# కరీంనగర్ సూర్య

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 21 జనవరి 2024 | 10పేజీలు


## సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్

సూర్య చిగురు మామిడి



(వివరాలు 2లో)

# సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా ప్రణాళికలు తయారు చేసి అప్లోడ్ చేయాలి

- గ్రామపంచాయతీ భవనాలను త్వరితగతిన పూర్తి చేయాలి
- నిర్దేశించిన లక్ష్యం మేరకు హార్టికల్చర్ ప్లాంటేషన్ చేయాలి
- అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు, మండల పరిషత్ డెవలప్మెంట్ ప్లాన్ ప్రణాళికలు చేసుకొని నిర్ణీత సమయంలో అప్లోడ్ చేయాలని అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్





సమావేశ మందిరంలో ఎంపీడీవోలు, ఎంపీఓలు, పంచాయతి రాజ్, ఇంజనీరింగ్ కన్సల్టెంట్లు, జూనియర్ ఇంజనీర్ల, పంచాయతీ కార్యదర్శులతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 2023-24 సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యం మేరకు హార్టికల్చర్ ప్లాంటేషన్ పూర్తిచేయాలని అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం క్రింద ప్రతిరోజు ప్రతి గ్రామపంచాయతీలో 50 మంది కూలీలు కచ్చితంగా హాజరు కావాలన్నారు. వ్యవసాయ వ్యవసాయ అనుబంధ, సహజ

(మిగతా 2లో)

# అర్హులైన యువత ఓటు నమోదు చేసుకోవాలి

- జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ అనురాగ్ జయంతి

**సూర్య కోనరావుపేట**



అర్హులైన యువత ఓటు హక్కు నమోదు చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి పిలుపు నిచ్చారు. ప్రత్యేక ఓటరు సంక్షిప్త, పునరీక్షన కార్యక్రమం లో భాగంగా కోనరావుపేట మండలంలోని నిజామాబాద్ జడ్పీ స్కూల్ లోని 242,243,244 నంబర్ పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ నమోదును జిల్లా కలెక్టర్ శనివారం తనిఖీ చేశారు. అనంతరం అదే ఆవరణలోని ప్రాథమిక స్కూల్ ను సందర్శించి, సౌకర్యాలు పరిశీలించి, విద్యార్థుల సంఖ్య, హాజరు శాతం అడిగి తెలుసుకున్నారు. అదే మండలంలోని మారుమూల గ్రామమైన కమ్మరి పేట తండాలోని 224 పోలింగ్ కేంద్రాన్ని, అలాగే రామన్నపేటలోని 251 ఓటరు పోలింగ్ కేంద్రం లోని ఓటింగ్ నమోదు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రం పరిధిలో ఓటర్ల సంఖ్య ఎంత ఉందని, కొత్తగా ఎంత మంది ఓటర్లను నమోదు



చేశారని, చనిపోయిన, డబుల్ గా నమోదైన ఓటర్ల తొలగింపు తదితర అంశాలను కలెక్టర్ బూత్ లెవెల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. జనవరి 1వ తేదీ 2024 నాటికి 18 సంవత్సరాలు నిండిన యువత తమ పేర్లను ఓటర్ల జాబితాలో నమోదు

(మిగతా 2లో)

## నవోదయ 6వ తరగతి

# ప్రవేశ పరీక్ష ప్రశాంతం

**సూర్య, చొప్పదండి**

జవహర్ నవోదయ విద్యాలయం 6వ తరగతి ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని ప్రిన్సిపాల్ మంగతుయారు తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 36 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.మొత్తం 7105 మంది పరీక్షకు రాయడానికి రిజిస్టర్ చేసుకోగా 5226 మంది హాజరు అయ్యారని పేర్కొన్నారు.1879 మంది గైర్హాజరు అయ్యారన్నారు. 73 శాతం పరీక్ష రాసినట్లు తెలిపారు. కాగా ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసేందుకు సహకరించిన అధికారులు, సిబ్బంది, విద్యార్థులకు ప్రిన్సిపాల్ కృతజ్ఞతలు తెలియచేసారు.



# నిర్దేశిత గడువులోగా సీఎంఆర్ సరఫరా పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యా నాయక్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

నిర్దేశిత గడువు ఈ నెల 31లోగా కస్టమ్ మిల్లింగ్ రైస్ సరఫరా పూర్తి చేయలని జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యా నాయక్ రైస్ మిల్లర్లను ఆదేశించారు. శనివారం ఆయన సిరిసిల్ల, వేములవాడ, కోనరావుపేట మండలం కొలనూర్ లోని రైస్ మిల్లులను పౌర సరఫరాల శాఖ అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు. భారత ఆహార సంస్థ(ఎఫ్సీఐ)కి రైస్ మిల్లర్లు (మిగతా 2లో)



# బియ్యపు గింజలతో రామ మందిర నిర్మాణం

- జగిత్యాల సూక్ష్మ కళాకారుడి ప్రతిభ

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని వాణి నగర్ కు చెందిన ప్రముఖ సూక్ష్మ కళాకారుడు గుర్రం దయాకర్ శనివారం బియ్యపు గింజలతో రామ మందిరం నిర్మించాడు. ఈ నిర్మాణానికి 16000 బియ్యపు గింజలు అవసరం అయ్యాయని, ఈ నిర్మాణానికి 60 గంటలు సమయం పట్టిందన్నారు. అయోధ్య శ్రీ రామ మందిరంలో ప్రాణ ప్రతిష్ట, మందిర ప్రారంభోత్సవం నేపథ్యంలో ప్రధాని మోడీ కి బహుమతి గా ఇవ్వడం కోసం ఈ మందిరాన్ని తయారు చేసినట్టు దయాకర్ వివరించారు.



# సూర్య కథనానికి స్పందించిన కొడిమ్యాల ఎంపీడీవో

## - తిప్పాయపల్లి గ్రామ కార్యదర్శికి ఛార్జ్ మెమో జారీ చేసిన ఎంపీడీవో పద్మజ

**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని తిప్పాయ పల్లి గ్రామ పంచాయితీ కార్యదర్శి బాలే బుచ్చయ్య కు శనివారం రోజు కొడిమ్యాల ఎంపీడీవో పద్మజ ఛార్జ్ మెమో జారీ చేశారు. వివరాల్లోకి వెళ్తే సూర్య తెలుగు దిన పత్రికలో శనివారం రోజు ప్రభుత్వ ఆదేశాలను తుంగలో తొక్కుతున్న తిప్పాయపల్లి కార్యదర్శి ఈయన మోనార్క్ ఎవరి మాట వినడు గతంలో ఈయన పై పలు ఆరోపణలు, ఫిర్యాదులు అనే శీర్షిక ప్రచురణ కావడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న (GPDP) గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళిక సమావేశాల గురుంచి జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాలకు అనుగు ణంగా కొడిమ్యాల మండల కేంద్రము లోని మండల పరిషత్ కార్యాలయం లో సమావేశాల తేదిలు, సమయంలు నిర్ణయించి పంచాయితి కార్యదర్శు లకు కార్యక్రమం నిర్వహణ పై అవగాహన కల్పించి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. మండల అధికారుల ఆదేశాలను అన్నీ గ్రామాల పంచాయితీ కార్యదర్శులు తూచా తప్పకుండా పాటిస్తూ అమలు చేస్తున్నారు. కానీ తిప్పాయపల్లి గ్రామ పంచాయితీ కార్యదర్శి బాలే బుచ్చయ్య మాత్రం ఇవన్నీ నాకు ఎలాంటి సంబంధం లేదు అన్నటుగా శుక్రవారం రోజు మధ్యాహ్నం నిర్వహించాల్సిన గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళిక సమావేశ%శీ% గురించి గ్రామం లో ప్రజలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే ఎలాంటి చాటింపు లు చేయకుండానే నేను మోనార్క్



ఎవరి మాట విన పై అధికారుల ఆదేశాలను తుంగలో తొక్కి ఉదయం పూట సమావేశం ను నిర్వహిం చారు. ఈ సమావేశం నకు గ్రామ ప్రజలు ఎవరు హాజరు కాలేదు. కేవలం అంగన్ వాడి సిబ్బంది, గ్రామ పంచాయితీ సిబ్బంది మత్రమే హాజరు అయినారు. ఈ సమాచారం ను కొందరు స్థానిక గ్రామ ప్రజలు సూర్య పత్రిక విలేఖరి కీ ఇవ్వగా సూర్య పత్రిక విలేఖరి ఆ సమావేశం నకు వెళ్ళి గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళిక సమావేశం జరపాల్సిన సమయం మధ్యహ్న సమయం కదా ప్రొద్దున ఎందుకు జరుపుతున్నారు. ప్రత్యేక అధికారి ఎందుకు రాలేదు.గ్రామ ప్రజలకు సమచారం ఎందుకు ఇవ్వలేదు అని గ్రామ పంచాయితీ కార్యదర్శి బాలే బుచ్చయ్య ను వివరణ అడగగా ఆయన పొంతన లేని సమాధానాలు చెప్పారు. పంచాయితీ కార్యదర్శి బాలే బుచ్చయ్య మాట్లాడుతూ సమావేశం ముగిసింది అని చెప్పి అక్కడి నుండి గ్రామం లో విధులు నిర్వహించ కుండా తన స్వంత పనుల కోసం వెళ్ళిపోయారు. దీంతో వెంటనే సూర్య పత్రిక విలేఖరి ఎంపీడీవో పద్మజ దృష్టికి తీసుక వెళ్లగా వెంటనే స్పందించిన ఎంపీడీవో పద్మజ తిప్పాయపల్లి గ్రామ పంచాయితీ కార్యలయం కు వచ్చి పరిశీలించగా పంచాయితీ కార్యదర్శి బాలే బుచ్చయ్య అందుబాటులో లేక పోవడం తో పాటు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే తన విధులను వదిలేసి వెళ్లిపోయాడు అని తెలుసుకున్నారు. తిప్పాయపల్లి గ్రామ పంచాయితీ కార్యలయం వద్ద శుక్రవారం రోజు మధ్యహ్నం 1, గంట నుండి సాయంత్రం 4, గంటల వరకు నిర్వహించాల్సిన గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళిక సమావేశం ను ఎందుకు నిర్వహించలేదు. ఎంపీడీవో పద్మజ ఆ సమావేశం నకు హాజరు అవుతామని వస్తె పంచాయితీ కార్యదర్శి బాలే బుచ్చయ్య అందుబాటులో లేకపోవడం తో విధుల నిర్వాహణ పై నిర్లక్ష్యంగా వ్యవహరించిన తిప్పాయపల్లి గ్రామ పంచాయితీ కార్యదర్శి బాలే బుచ్చయ్య కు శనివారం రోజు కొడిమ్యాల ఎంపీడీవో పద్మజ ఛార్జ్ మెమో జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళిక సమావేశం పై నిర్లక్ష్యం చేస్తూ విధుల పై నిర్లక్ష్యం చేస్తున్న ఇలాంటి అధికారిని ఉపేక్షించ కూడదు అని జిల్లా అధికారులు ముఖ్యంగా కలెక్టర్,డిపివో, డిఎల్ పివో, వెంటనే స్పందించి తిప్పాయపల్లి గ్రామ పంచాయితీ కార్యదర్శి పై ఛార్జ్ మెమో తోటే సరి పెట్టకుండా తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# గర్భిణీల నమోదు వందశాతం జరిగేలా చూడాలి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



జిల్లాలో గర్భిణి మహిళల నమోదు వందశాతం జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్యశాఖ అధికారులతో గర్భిణిల నమోదు, ఆరోగ్య మహిళా కార్యక్రమాల ప్రగతిపై జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గర్భిణిల నమోదును గర్భందాల్చిన మొదటి మూడు నెలల్లో నమోదు చేయాలని, ప్రతి గర్భిణికి ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవం జరిగేలా ప్రోత్సహించాలని అన్నారు. గర్భిణీలలో రక్తహీనత లేకుండా ఉండటానికి స్థానికంగా దొరికే ఆహార పదార్థాలను స్వీకరించేలా ప్రోత్సహించాలన్నారు. అదేవిధంగా ఐరన్ ఫోలిక్ మాత్రలు వేసుకునే విధంగా ప్రోత్సహించాలని ఆమె సూచించారు. ఆరోగ్యమహిళ కార్యక్రమంలో బాగంగా ప్రతి మంగళవారం క్యాన్సర్ పరీక్షలు నిర్వహించాలన్నారు. అదనపు పరీక్షలకు జిల్లా ప్రదాన ఆసుపత్రికి పంపించాలన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా వైద్యాధికారి లలితాదేవి, డిప్యూటి వైద్యాధికారి జువేరియా, డిటిసిఓ డాః రవీందర్ రెడ్డి, డిఐఓ సుజాత, ఇతర డాక్టర్లు, ప్రోగ్రాం అధికారులు పాల్గోన్నారు.

# 25న జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య, హుజురాబాద్**



ఓటు ప్రాముఖ్యత తెలిసేలా ఈ నెల 25న జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 25న నిర్వహించనున్న 14 వ జాతీయ ఓటర్ల దినోత్సవం రోజున “నథింగ్ లైక్ ఓటింగ్” “ఐ ఓట్ ఫర్ ష్యూర్” నినాదాలతో ఓటరు ప్రతిజ్ఞను ప్రతి ఒక్కరు చేయాలని పిలుపునిచ్చారు. భారత ఎన్నికల సంఘం సూచనల మేరకు జిల్లా బూత్ స్థాయిలో 14వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని, రానున్న ఎన్నికలలో ప్రతి ఒక్కరు వారి ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా ఎన్.వి.డి థీమ్, సంబంధిత సందేశాలు పోస్టర్లు, బ్యానర్ల రూపంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని, ముఖ్యంగా యువత, సీనియర్ సిటిజన్లకు ఓటరు దినోత్సవ ఆవశ్యకత తెలియజేయాలని అన్నారు. వికలాంగులు, సీనియర్ సిటిజన్లు, థర్డ్ జెండర్లు, అట్టడుగు వర్గాలకు చెందిన వ్యక్తులను ప్రోత్సహించాలని, పోలింగ్ బూత్ లలో నిర్వహించే కార్యక్రమాలలో కొత్త ఓటరుగా నమోదైన వారికి ఎపిక్ కార్డులను అందించడంతో పాటు వారిని సత్కరించాలని సూచించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కార్యక్రమాలను నిర్వహించి జనవరి 25న ఓటరు దినోత్సవం విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

# పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ అప్పగింత

**సూర్య, ఎల్లారెడ్డిపేట**



పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ సీఈఐఆర్‌తో (సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్) బాధితునికి ఎస్సై రమాకాంత్ అందజేశారు. ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. గుండారం గ్రామానికి చెందిన గూడెం రాములు గొల్లపల్లి గ్రామంలో తన మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన సీఈఐఆర్ గురించి తెలుసుకొని వెంటనే ఈ విషయాన్ని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు. అనంతరం ఫోన్ దొరికిన వ్యక్తి నుంచి వివరాలను సేకరించి తిరిగి ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సదరు వ్యక్తికి అప్పగించినట్లు ఎస్ఐ రమాకాంత్ వెల్లడించారు. ఎవరైనా ఫోన్ పోతే వెబ్ సైట్ నుంచి యాప్ నుండి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. యాప్ నుండి చేయలేని వారు పోలీస్ స్టేషన్ కి వచ్చి ఫిర్యాదు చేయవచ్చని ఆయన సూచించారు.

# నేర సమీక్ష సమావేశం నిర్వహించిన కరీంనగర్ పోలీస్ కమీషనర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



హుజురాబాద్ లోని ఏసీపీ సబ్ డివిజన్ స్థాయి నేరసమీక్ష సమావేశాన్ని శనివారంనాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి, హుజురాబాద్ ఏసీపీ కార్యాలయంనందు నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి మాట్లాడుతూ హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలో పోలీసు స్టేషన్ల వారీగా పెండింగులో ఉన్న కేసుల వివరాలు, వాటి పురోగతిని అడిగి తెలుసుకున్నారు. వాటిల్లో పెండింగ్ లోగల కేసుల కారణాలు తెలుసుకుని త్వరితగతిన వాటిని దర్యాప్తుచేసి ముగించాలన్నారు. పోలీస్ స్టేషన్లో ఎస్ హెచ్ ఓ లు పిటిషన్ మేనేజ్మెంట్ సక్రమంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎటువంటి కేసులైనా నెలల తరబడి పెండింగ్ లో ఉంచకూడదని, సరైన పద్ధతిలో దర్యాప్తు జరిపి వీలైనంత త్వరగా సాక్షాదారాలను సేకరించి సంబంధిత కేసులను పూర్తి చేయాలనీ సూచించారు. నిత్యం నమోదయ్యే క్రిమినల్ కేసులతోపాటు, ఆర్థిక నేరాలు, భూతగాధాలు, నకిలీ ధ్రువ పత్రాలు సృష్టించి అక్రమంగా భూ ఆక్రమణ చేసినట్లు వచ్చే ఫిర్యాదులు, హిస్టరీ షీటర్స్, రౌడీషీటర్స్ పై పూర్తిస్థాయిలో నిఘా ఉంచాలన్నారు. భౌతిక నేరాలు, ప్రజలను మోసాలకు గురిచేసి కేసులు నమోదు కాబడిన వారిపై గల పెండింగ్ నాన్ బెయిలబుల్ వారెంట్ ల అమలు చేయుట, మొదలగు అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏసిపిలు లక్కిరెడ్డి జీవన్ రెడ్డి (హుజురాబాద్), విజయ్ కుమార్ (సీసీఆర్బి), ఇన్స్పెక్టర్లు రమేష్ (జమ్మికుంట), రమేష్ (హుజురాబాద్), కిషోర్ (జమ్మికుంట రూరల్), సంతోష్ కుమార్ (హుజురాబాద్ రూరల్ ), ఎస్సైలు వంశీకృష్ణ (వీణవంక), రాజ్ కుమార్ (ఇల్లందకుంట), ఆరోగ్యం (సైదాపూర్), లక్ష్మారెడ్డి (కేశవపట్నం) ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**సూర్య చిగురు మామిడి**

సూర్య దినపత్రిక 2024 క్యాలెండర్ ను శనివారం రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పత్రికా రంగంలో సూర్య దినపత్రికకు ప్రత్యేక స్థానం ఉందని అన్నారు.ఎన్నో పరిశోధనాత్మక కథనాలు,ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం కృషి చేస్తున్న సూర్య పత్రిక విశేష ప్రజాదరణ పొందిందని అన్నారు. ఈ కార్యక్రమంలో చిరుమామిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి, జడ్పిటిసి గీకురు రవీందర్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు షాబుద్దీన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త కక్కెర్ల రవీందర్, బోయిని నరేష్, సూర్య రిపోర్టర్ జేరుపోతుల సదానందం తదితరులు పాల్గొన్నారు.

# సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా ప్రణాళికలు తయారు చేసి అప్లోడ్ చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

వనరులు, వ్యక్తిగత పనులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. హార్టికల్చర్ ప్లాంటేషన్ క్రింద నిర్దేశించిన లక్ష్యం మేరకు నర్సరీలు 100% బ్యాగ్ ఫిల్లింగ్ మరియు విత్తనాలు వేయుపనిని పూర్తి చేయాలన్నారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు, మండల పరిషత్ డెవలప్మెంట్ ప్లాన్ నిర్ణీత సమయంలో తయారు చేసి అప్లోడ్ చేయాలన్నారు. ఫిబ్రవరి 2024 లోపు ఇంటి పన్నులు కరెంట్ బిల్లులు వసూళ్లు పూర్తి చేయాలన్నారు. గ్రామపంచాయతీ భవనాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ ఎల్ శ్రీలత, జడ్పీ సీఈవో పవన్ కుమార్, జిఎం ఇండస్ట్రీ నవీన్ కుమార్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ నరేందర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి లలితాదేవి, ఎంపీడీవోలు, ఎంపీ ఓలు, పంచాయతి రాజ్ ఏ ఈ లు,పంచాయతి కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన యువత ఓటు నమోదు చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

చేసుకునేలా చూడాలని, ఏ ఒక్కరూ మిస్ ఔట్ కావొద్దనీ బూత్ లెవెల్ అధికారులకు సూచించారు. ప్రత్యేక ఓటరు సంక్షిప్త, పునరీక్షన కార్యక్రమంలో భాగంగా ఆదివారం(నేడు )సైతం ఓటరు జాబితాలో సవరణలు, మార్పులు, చేర్పులు చేసుకునే కార్యక్రమం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అందరూ బూతు లెవల్ అధికారులు తమ పోలింగ్ కేంద్రాలలో అందుబాటులో ఉండాలని సూచించారు. తనిఖీలో కలెక్టర్ వెంట తహశీల్దార్ విజయ ప్రకాశ్ రావు తదితరులు ఉన్నారు.

# నిర్దేశిత గడువులోగా సీఎంఆర్ సరఫరా పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

సరఫరా చేయాల్సిన బియ్యం నిర్దేశిత గడువు ఈ నెల 31 వ తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. రోజువారీగా లక్ష్యం నిర్దేశించుకుని బియ్యం సరఫరా ప్రక్రియ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. తనిఖీలో జిల్లా పౌరసరఫరాల అధికారి జితేందర్ రెడ్డి, మేనేజర్ జితేంద్ర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# పొన్నం రవిచంద్రకు అరుదైన గౌరవం

## - యునైటెడ్ థియోలాజికల్ రీసెర్చ్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రముఖ సినీ జర్నలిస్ట్, నంది అవార్డు గ్రహీత పొన్నం రవిచంద్రకి అరుదైన గౌరవం దక్కింది. యునైటెడ్ థియోలాజికల్ రీసెర్చ్ యూనివర్సిటీ నుంచి ఆయన శనివారం హైదరాబాద్ హోటల్ మ్యారీగోల్డ్ లో జరిగిన కార్యక్రమంలో గౌరవ డాక్టరేట్ అందుకున్నారు.సహజ నటి జయసుధ, ప్రముఖ నటుడు మురళీమోహన్, నటుడు నరేష్, శివ బాలాజీ, నటి పవిత్ర లోకేష్, శ్రీ త్రిదండి అహోబల రామానుజ జీయర్ స్వామిజీ, ఎం.ఎన్ రవి కుమార్, సి.హెచ్ వెంకటఫణి అతిథులుగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో రవిచంద్ర తో పాటు ప్రముఖ సినీ నటి పార్లమెంట్ సభ్యురాలు సుమలత అంబరీష్, డ్రమ్స్ కళాకారుడు శివమణి, టివి9 రజనీకాంత్, అరబిందో ఫార్మా డైరెక్టర్ మదన్ మోహన్ రెడ్డి తదితరులు గౌరవ డాక్టరేట్ పట్టాను పొందారు.గతంలో యునైటెడ్ థియోలాజికల్ రీసెర్చ్ యూనివర్సిటీ నుంచి సంగీత దర్శకుడు ఏ.ఆర్ రెహమాన్, సినీ నటుడు నరేష్ తోపాటు అనేక మంది ప్రముఖులు గౌరవ డాక్టరేట్ పట్టాను పొందారు.

# సమన్వయంతో నియోజకవర్గ అభివృద్ధికి ముందుకు సాగుదాం

## - అధికారుల సమీక్షలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**సూర్య హుజురాబాద్**

హుజురాబాద్ నియోజకవర్గ సమగ్రాభివృద్ధి కోసం అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో అందరం కలిసికట్టుగా ముందుకు సాగుదామని హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి అన్నారు శనివారం హుజురాబాద్ మునిసిపల్ కార్యాలయం సమావేశం మందిరంలో హుజురాబాద్ నియోజకవర్గ లోని అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలో ఎవరు ఉన్నప్పటికీ అందరూ ప్రజాసేవ కోసమే ఉంటారని పనిచేస్తారని అన్నారు హుజురాబాద్ నియోజకవర్గం లోని అన్ని ప్రభుత్వ విభాగాల్లో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులు అందరు సహకరిస్తే కలిసికట్టుగా పనిచేసి హుజురాబాద్ నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిద్దామని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని విభాగాల్లో ఉన్న సమస్య లను తన దృష్టికి తీసుకు రావా లని



అధికారులకు ఆయ న సూచించారు. ప్రజలకు ఏ సమస్య వచ్చిన వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎలాంటి అధికార ఒత్తిడిలకు లొంగకుండా అధికారులు, ఉద్యోగులు ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని అన్నారు. ఒక్కో విభాగంతో ప్రతినెల రివ్యూ ఏర్పాటు చేసుకుందామని, అందులో సమస్యలను చర్చించుకుందాం అని అన్నారు. జనరల్ బాడీ సమావేశంలో కూడా సభ్యులు లేవనెత్తిన అంశాలను కూడా పిన్ చేయాలని అన్నారు. ప్రజల అన్ని సమస్యలను పరిష్కరించేలా అధికారులు ఉండాలని వారికి తన వంతు సహకారం తప్పక ఉంటుందని అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బం దులు తలెత్తకుండా అధికారులు మెదలాలని అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో హుజురాబాద్ ఆర్డిఓ ఎస్ రాజు, తాసిల్దార్ విజయ్ కుమార్ల తోపాటు రెవెన్యూ,మండల పరి షత్, అగ్రికల్చర్, విద్యుత్, హెల్త్, ఐసిడిఎస్, వెటర్నరీ, మున్సిపల్, దేవాలయ, ఆర్ అండ్ బి, ఆర్టీసీ పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, విద్య ఫారెస్ట్ ఎక్సైజ్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## సెయింట్ జార్జ్-సిబిఎస్ఈ లో ఘనంగా వార్షిక క్రీడోత్సవాలు

**సూర్య,కరీంనగర్ రూరల్**



కరీంనగర్లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల (సిబిఎస్ఈ) సెయింట్ జార్జ్ నినోస్ బ్లాక్ (సిబిఎస్ఈ) రేకుర్తి, విద్యానగర్ పాఠశాలల్లో శనివారం వార్షిక క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (పోలీస్ ట్రైనింగ్ కాలేజ్) నలిమేటి రమేష్ ,చైర్మన్ డా.పి. ఫాతిమా రెడ్డిలు హాజరయ్యారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు శారీరకంగా మానసికంగా బలంగా ఉండడానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని వ్యాఖ్యానించారు. తదుపరి టార్చ్ వెలిగించి మారథాన్ లాంటి చిన్న రన్ తో ఆటలను ప్రారంభించారు. చైర్మన్ డా.పి. ఫాతిమా రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం విద్యార్థులకు ఈ క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా పాల్గొంటూ తమలోని టీం లీడర్, టీం మేనేజ్మెంట్ వంటి తమలోని తెలియని నైపుణ్యాలు బయటకు వస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని అత్యద్భుతంగా నిర్వహించినటువంటి పిఈటి లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ ఏ. భార్గవ్, వి. నిరంజన్, అకాడమిక్ సిఈఓ ఉమాకాంత్, నినోస్ బ్లాక్ ఇంచార్జెస్ సంగీత, సంధ్య, అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## వరి పొలాలలు సందర్శించిన వ్యవసాయ అధికారి ఆర్ శ్రీనివాస్

**సూర్య శంకరపట్నం**



కొత్తగట్టు గ్రామాలో వరిపొలాలను మండల వ్యవసాయ అధికారి ఆర్ శ్రీనివాస్,శనివారం సందర్శించి ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితులలో వరి పొలాలు,నాటు పిలకలు వేసే దశలో ఉన్నవి కాబట్టి మొగిపురుగు ఆశించకుండా ఎకరానికి కార్బాఫ్ హైడ్రోక్లోరైడ్ .80ml ఎకరానికి తప్పకుండా వేసుకోవాలి, వరి పొలం చిరు పొట్ట దశలో తప్పని సరిగా 6-8 లింగారు బుట్టలు పెట్టుకొ పురుగు ఉధృతిని రైతులు గమనించాలని సూచించారు. పిలకల దశలారె మొగిపురుగు ఆశించినట్లైతే కార్బాసీ హైదొక్లోరైడ్,సిప్రోనిల్ మిశ్రవు 5కిలోలు- ఎరానికి (ఎన్ఐబికా) ఇసుకలో కలిసి చల్లుకోవాలని ఆయన సూచించారు. ఉభృతి ఎక్కువగా ఉన్నట్లయితే క్లోరాంత్రానిలి వెల్ లార్డు సైహాలో థఖాన్ ల మిశ్రమం 80ml - ఎకరానికి పిచికారి వేసుకోవాలని అన్నారు. జింక్ లోపం గమనించినట్లైతే సింక్ సల్ఫేట్ 2 (గ్రా- ఆటరు నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేసుకోవాలిని తెలిపారు.

## బొమ్మకల్ గ్రామంలో అక్రమ నిర్మాణం కూల్చివేత

**సూర్య,కరీంనగర్ రూరల్**



కరీంనగర్ రూరల్ మండలంలోని బొమ్మకల్ గ్రామంలో ప్రభుత్వ షికం భూమిలో అక్రమంగా వెలిసిన నిర్మాణాన్ని శనివారం రెవెన్యూ అధికారులు కూల్చి వేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ రూరల్ ఆర్ఐ రజనీకాంత్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని బొమ్మకల్ గ్రామంలోనీ ప్రభుత్వ షికం సర్వే నెం.728 లోగల భూమిని కొందరు ఆక్రమించి నిర్మాణాలు చేసినట్లు వచ్చిన పిర్యాదు పై విచారణ చేసి అట్టి అక్రమంగా నిర్మాణాలు చేసిన బేస్మెంట్, బాత్ రూం గోడలను కూల్చివేయడం జరిగిందన్నారు,ప్రభుత్వ భూముల్లో ఎవరైనా అక్రమ నిర్మాణాలు చేపడితే సహించేది లేదని వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు,ఈ కార్యక్రమములో ఆర్ ఐ వాస్తవిక్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నర్సింగాపూర్ లో ఓటర్ స్పెషల్ కంపైన్ డే

**సూర్య, వీణవంక**



ఓటర్ స్పెషల్ కంపైన్ డే సందర్భంగా ఈనెల 20, 21 రెండు రోజుల కార్యక్రమం సందర్భంగా వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఓటర్ లిస్టులో ఫోటోలు తప్పు ఉన్న, చనిపోయిన వారిని గుర్తించడం, కొత్తగా ఓటు నమోదు చేసుకునే వారి గుర్తించడం జరిగింది. ఓటర్ లిస్టులో ఫోటోలు తప్పు ఉన్న వారు 10, కొత్త ఓటర్ నమోదు 5, పేరు తప్పు ఉన్నవారు 5 వ్యక్తులను అధికారులు గుర్తించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి తిరుమల రావు, బిఎల్ఓ సూపర్ వైజర్ కిషోర్, బిఎల్వో లు గిరవేన సమ్మయ్య, సింగిరెడ్డి సరోజన, మురహరి రమాదేవి, దాసరపు హరిత తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్షలు

**సూర్య, హుజురాబాద్**



జవహర్ నవోదయ విద్యాలయంలో 2024 - 2025 విద్యా సంవత్సరంలో 6 వ తరగతిలో ప్రవేశం కోసం శనివారం జరిగిన అర్హత ప్రవేశ పరీక్షలు హుజురాబాద్ లో ప్రశాంతంగా జరిగినట్లు బ్లాక్ లెవెల్ అబ్జర్వర్ హుజురాబాద్ ఎంఈవో కేథరి వెంకట నరసింహారెడ్డి తెలిపారు. హుజురాబాద్ పట్టణంలో నవోదయ ప్రవేశ పరీక్ష కోసం రెండు కేంద్రాలను ఏర్పాటు చేయగా 375 కి గాను 262 మంది హాజరయ్యారని ఆయన తెలిపారు. కాగా శాతవాహన హైస్కూల్ లో 192 మంది గాను 137 మంది హాజరైనట్లు, 55 మంది గైరాజరయ్యారని, జిల్లా పరిషత్ సెకండరీ బాలికల పాఠశాలలో 183 మంది కి గాను 125 మంది హాజరు కాగా 58 మంది గైరాజరైనట్లు ఆయన తెలిపారు. రెండు కేంద్రాల్లో అభ్యర్థులకు తగిన విధంగా ఇన్విజిలేటర్లు నియమించినట్లు ఆయన తెలిపారు.

## దేవాలయాలను శుభ్రం చేసిన బిజెపి నాయకులు

**సూర్య, హుజురాబాద్:**

అయోధ్య రామాలయ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా జరుగుతున్న ఆలయ శుద్ధి కార్యక్రమంలో భాగంగా హుజురాబాద్ పట్టణంలోని పలు దేవాలయాలను శనివారం బిజెపి నాయకులు శుభ్రం చేశారు. పట్టణంలోని కిందివాడలో గల రామాలయం, బుడగ జంగం కాలనీలోని ఆంజనేయస్వామి ఆలయంలోని ఆవరణలను దులిపి, కడిగి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, ఎస్సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి తూర్పటి రాజు, అంకటి వాసు, కొలిపాక శ్రీనివాస్, కోటేశ్వర్, రాం ప్రసాద్, పిట్ట నరసింహులు, మాడ సందీప్, గుండేటి భార్గవ్, తూర్పాటి రాజ్ కుమార్, తుర్పాటి రాజశేఖర్, పర్థం అనిల్, సాగర్, పర్థం రాజు, భూతం సాయిరాం, తూర్పాటి సునీల్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రూప్స్ ఉచిత శిక్షణ కు గడువు పొడిగింపు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ బీసీ స్టడీసర్కిల్ లో గ్రూప్-1,2,3,4 ఫౌండేషన్ కోర్సుకు ఉచిత శిక్షణదరఖాస్తులు ఈ నేల24 వరకు గడువు పొడిగించినట్లు స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ రవి కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు వెబ్ సైట్ bcstudycircle.cgg.gov.inలో ఈ నెల 24లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. డిగ్రీ అర్హత కలిగిన ఉమ్మడి కరీంనగర్,పెద్దపల్లి, జగిత్యాల జిల్లాలకు చెందిన నిరుద్యోగ యువతీ, యువకులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయం రూ.5 లక్షలకు మించరాదన్నారు. దరఖాస్తుతో పాటు ఎస్ఎస్సీ, ఇంటర్, డిగ్రీ, లేటెస్ట్ కుల, ఆదాయ ధ్రువపత్రాలుఆధార్ కార్డ్, ఫొటోలను ఆన్లైన్ అప్లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు. అభ్యర్థిల ఎంపిక రిజర్వేషన్,డిగ్రీలో వచ్చినమార్కుల ఆధారంగా ఉంటుందని అన్నారు.మరిన్ని వివరాల కోసం ఫోన్ నెంబర్ : 0878 - 2268686 లో మరియు బీ.సి. స్టడీ సర్కిల్ నూతన భవనము, కరీంనగర్ కార్యాలయం ఆఫీసు వెళ్లల్లో సంప్రదించాలని సూచించారు.

## సర్పంచుల పదవీ కాలం పొడగించాలి

**సూర్య, హుజురాబాద్**



తమ పదవీకాలంలో చేసిన పనులకు బిల్లులు రాలేదని, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తమ పదవీకాలం పొడిగించాలని హుజురాబాద్ మండల సర్పంచులు కోరారు. శనివారం హుజురాబాద్ ఎంపీడీవో జయశ్రీ కి వారు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తమ పదవీకాలంలో గ్రామ అభివృద్ధి కోసం చేసిన అనేక పనులకు బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని, వాటిని చెల్లించకపోవడంతో తాము ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. తమ పదవీకాలం త్వరలో పూర్తికానున్నందున ప్రభుత్వం తమ స్థానంలో స్పెషల్ ఆఫీసర్లను నియమించాలని ఆలోచన చేస్తున్నట్లు తెలిసిందని, తమకు బిల్లులు ఇవ్వకుండా తమను తొలగిస్తే బిల్లులు రాక ఇబ్బందులు పడతామని అన్నారు. కరోనా కాలంలో 2 సంవత్సరాలు కాలం వృధా అయినందున రెండు సంవత్సరాల కాలం పొడిగింపు, పెండింగ్ బిల్లులు ఇప్పించుట కొరకు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాల్సిందిగా అధికారులను వారు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బింగి కరుణాకర్, నేరెళ్ల మహేందర్ గౌడ్, సరిత, తిరుమల, ఎల్లయ్య పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు అడ్డుకోవడం ఏమిటి

**సూర్య, హుజురాబాద్**



గ్రామాలలో అభివృద్ధి పనులు చేపడితే అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్డుకోవడం ఏమిటని బిఆర్ఎస్ పార్టీ నాయకుడు కొలిపాక సమ్మయ్య అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ గ్రామాలలో పరిపాలన సౌలభ్యం కోసం నూతన గ్రామ పంచాయితీలు నిర్మిస్తే వాటిని ప్రారంభించి ప్రజలకు వాటిని అందుబాటులోకి తేవడానికి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రయత్నిస్తుంటే కాంగ్రెస్ నాయకులు అడ్డుకోవడం హేయమైన చర్య అని అన్నారు. ప్రజలకు మరిన్ని సేవలు అందించవలసిన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సోయి లేకుండా ఉన్న తరుణంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ముందుకు వస్తే అడ్డు చెప్పడం ఏమిటని అన్నారు. తల.... తోక లేకుండా తమ ఇష్టం వచ్చినట్లు చేస్తానంటే కాంగ్రెస్ నాయకుల చర్యలను చూస్తూ ఊరుకునే వారు ఇక్కడ ఎవరూ లేరని ఆయన అన్నారు. ఇప్పటికైనా వారు తమ తీర్పు మార్చుకోకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ విభాగం పట్టణ అధ్యక్షుడు ఎండి ఇసాక్, నాయకులు ప్రతాప శ్రీనివాస్, పైడాకుల మొండన్న, ప్రవీణ్ పాల్గొన్నారు.



## ఎల్ఎండి ఎస్ఐ ని కలిసిన బీజేపీ నాయకులు

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**

ఎల్ఎండి ఎస్ఐ గా ఇటీవల నూతనంగా భాధ్యతలు చేపట్టిన చేరాలు ను శనివారం తిమ్మాపూర్ బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో నాయకులు కలిశారు. శాలువాతో సన్మానం చేసి అభినందనలు తెలిపారు. బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు కిన్నెర అనిల్, గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, మండల కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ రెడ్డి,బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్,సీనియర్ నాయకులు ఎడ్ల భూంరెడ్డి ఎస్ఐ ని కలిసిన వారిలో ఉన్నారు.

# గ్రామ పంచాయతీ భవనాలు ప్రారంభం



**సూర్య జగిత్యాల**

సారంగాపూర్ మండలం లక్ష్మీదేవిపల్లె, దర్మనాయక్ తండ, కోనాపూర్ లో నూతన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాలకు శనివారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంతలు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్,జీవన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్రంలో ఉన్న ప్రతి పేదవారి అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలను అమలు చేసి మిగిలిన వాటి అమలుకు ప్రజాపాలన పేరుతో ప్రతి కుటుంబం నుండి ధరఖాస్తులు తీసుకోవడం జరిగిందన్నారు. జిల్లాకు సంబంధిన సాగు నీటి విషయంలో పలు సమస్యలను స్థానిక ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్ తన దృష్టికి తీసుకురావడం జరిగిందనీ,రోళ్ళ వాగుకు సంబందించిన మిగిలిన పనులు కూడా పూర్తి చేస్తామన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నూటికి నూటిశాతం అమలు చేస్తామని,రాష్ట్రం ఎంత ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ సంక్షేమ పతకాలు అమలు చేసి తీరుతామని ముఖ్యమంత్రి స్పష్టం చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలకు మేలు చేసే ఏ విషయంలోనైన పార్టీలకు అతీతంగా పనిచేస్తామని గ్రామాల్లో త్రాగు నీరు అందించే విషయంలో గత ప్రభుత్వ అధికారులు అనేక తప్పులు చేయడం జరిగిందని,వాటిని సవరించి ప్రతి గ్రామానికి నీరందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్వీప్ బృందానికి కలెక్టర్ అభినందనలు..

**- శాసనసభ ఎన్నికల సమయంలో విశేష కృషికి అవార్డులు**

**జగిత్యాల సూర్య ప్రతినిధి**



2023 శాసనసభ ఎన్నికల సమయంలో భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా స్వీప్ ఆధ్వర్యంలో గ్రామాలు, మహిళా సంఘాలు యువజన సంఘాలతో పాటుగా అన్ని విద్యాసంస్థలలో అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశాలు, జిల్లా ఎన్నికల అధికారిణి షేక్ యాస్మిన్ బాషా సూచనల మేరకు అవగాహన కార్యక్రమాలలో భాగంగా పాటల రూపంలో, నాటికల రూపంలో ఫ్యూచర్ ఓటర్స్, యంగ్ ఓటర్స్ విభాగాలలో పోటీలు నిర్వహించడం జరిగింది.రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన ఈ పోటీలలో జగిత్యాల జిల్లా కు రెండు విభాగాలలో పాటల రూపంలో, నాటికల రూపంలో ఫస్ట్ ప్రైజ్ గెలుచుకున్నాయి. వీటిలో జగిత్యాల జిల్లా కేంద్రం కు చెందిన బోగె అశోక్ దర్శకత్వంలో జానపద కళాకారుడు గడ్డం రమేష్ బృందం పాడిన పాట మరియు కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల, కొడిమ్యాల విద్యార్థినులు ప్రదర్శించిన నాటిక వేరు వేరుగా ఫస్ట్ ప్రైజ్ గెలుచుకున్నాయని జిల్లా కలెక్టర్ శ్రీమతి షేక్ యాస్మిన్ బాషా తెలిపారు. ఈ సందర్భంగా స్వీప్ జగిత్యాల జిల్లా విభాగానికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంలో స్వీప్ జిల్లా నోడల్ అధికారి కె.లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు డిఆర్డీఏ అధికారి పి.నరేష్, ఎపిడి సుధీర్, హౌజింగ్ డిఈ రాజేశ్వర్, సమాచార పౌర సంబంధాల అధికారి భీమ్ కుమార్, సీనియర్ జర్నలిస్ట్ సిరిసిల్ల శ్రీనివాస్, కళాకారుడు రాగుల పరశురాంగౌడ్ లు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషాను కలెక్టరేట్ లోని ఛాంబర్ లో కలిసి పూల మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## అక్రమ కేసులు ఎత్తివేసి అరెస్ట్ చేసిన వారిని విడుదల చేయాలి

**సూర్య జగిత్యాల టౌన్**

ఆల్ ఇండియా లాయర్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి హై కోర్టు న్యాయ వాది పార్థ సారథి రాష్ట్ర కమిటీ సభ్యులు న్యాయ వాదులు ఎన్ వెంకటేష్ , మాధవ రెడ్డి, ఎన్. కుమార్, సుదర్శన్, గణేష్ . తిప్ప రపు సురేష్ లు జగిత్యాల జిల్లాలోని టీ ఆర్ నగర్ శివారులోని ఇంటి స్థలం కోసం దేరాలు వేసుకొని జీవిస్తున్న ప్రజలను చెదరగొట్టి అరెస్ట్ చేసిన సంఘటన జరిగిన ప్రాంతాన్ని రాష్ట్ర బృందం శనివారం సందర్శించింది. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రం లో న్యాయ వాదులు మీడియా సమావేశం లో మాట్లాడారు. జగిత్యాల లో ఇల్లు లేని ప్రజలు ఇంటి స్థలం కోసం పోరాడుతున్న ప్రజలను ప్రాథమిక ఆధారాలు లేకుండా సెక్షన్ 307 ఐ పి సి కింద అత్యాయత్నం కేస్ నమోదు చేయడం అమాయకులైన ప్రజలను అక్రమంగా అరెస్ట్ చేయడం చట్ట విరుద్ధం అని అన్నారు. అక్రమంగా అరెస్ట్ చేసిన వారిని విడుదల చేయాలనీ అల్ ఇండియా లాయర్ యూనియన్ డిమాండ్ చేశారు. అక్రమంగా అరెస్ట్ చేసిన తొమ్మిది మంది నీ విడుదల చేయాలని తప్పుడు కేసులు ఎత్తివేయాలి డిమాండ్ చేశారు. బాధితుల కు న్యాయ మైన సహాయ సహకారం అందిస్తామని తెలిపారు.



## అంగన్వాడి ఆధ్వర్యంలో భేటీ బచావో బేటి పడావో

**సూర్య,రాయికల్**



ఐసిడిఎస్ జగిత్యాల పరిధిలోని రాయికల్ అంగన్వాడి ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. రాయికల్ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి జగిత్యాల ఐసిడిఎస్ సిడిపిఓ వీరలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ ఆడపిల్లల్ని రక్షిద్దాం అని, చదవ నిద్దాం, ఎదగనిద్దాం అనే కార్యక్రమాలు రోజువారీగా జరుపుకోవాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత,వ్యక్తిగత పరిశుభ్రత,పోషకాహారం గురించి పోషకాల విలువల గురించి బాలికలకు అవగాహన కల్పించారు.నేటి బాలికలే కాబోయే తల్లులుగా, వారు అన్ని రంగాలలో రాణించాలని ఆడపిల్లలకి ఎలాంటి సామాజికంగా సమస్యలు ఎదురైనచో చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098 ఈ నెంబర్ కి కాల్ చేసినచో వెంటనే ఆడపిల్లను రక్షించగలుగుతామని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండని ఆడపిల్లలకి బాల్యవివాహాలు చేయరాదని,ఎక్కడైనా జరిగినచో హెల్ప్ లైన్ కి ఫోన్ చేసి వివరాలు చెప్పవచ్చు అని, వివరాలు గోప్యంగా ఉంటాయని ఆమె తెలిపారు. బేటి బచావో బేటి పడావో గురించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో బేటి బచావో బేటి పడావో జిల్లా మిషన్ కోఆర్డినేటర్ అశ్విని,జనరల్ స్పెషలిస్ట్ గౌతమి,బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు వనజ,జ్యోతి,ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి,అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

### ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అల్పాహారాన్ని ప్రారంభించిన అడ్లూరి కాంతకుమరి

**సూర్య గొల్లపల్లి**



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకి అల్పాహార కార్యక్రమాన్ని ధర్మపురి శాసన సభ్యులు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సతీమణి అడ్లూరి కాంతకుమారి శనివారం ప్రారంభించారు. అల్పహార కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొల్లపెల్లి సర్పంచ్ ముస్కు నిశాంత్ రెడ్డి 10,000 రూపాయలు విరాళంగా కళాశాల ప్రిన్సిపల్ మల్లయ్యకు అందజేశారు.అనంతరం ఇటీవల గొల్లపెల్లి పట్టణానికి చెందిన జెడల రామ్ నామమ్మ మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సర్పంచ్ ముస్కు నిశాంత్ రెడ్డి సర్పంచులు రెవెళ్ళ సత్యనారయణ గౌడ్ చిర్ర గంగాధర్ పురంషెట్టి పద్మ వెంకటేష్ సరసానీ రాజ్యలక్ష్మి తిరుపతి రెడ్డి ఉపసర్పంచ్ కొండా వెంకటేష్ గౌడ్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నేరెళ్ల మహేష్ కందుకూరి శ్రీనివాస్ సాన కొమురయ్య కిష్టంపేట రమేష్ రెడ్డి మద్దురి నవీన్ తిరుపతి ఉమేష్ నల్ల విక్రమ్ రెడ్డి వెంకటేష్ ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## భారత దేశంలో అన్ని మతాలు సమానమే

**సూర్య, కోరుట్ల టౌన్**



పట్టణంలోని విజ్ఞాన్ భారతి స్కూల్ లో అయోధ్య లో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట సందర్భం గా విద్యార్థులచే శ్రీరాముడు, సీత, లక్ష్మణుడు, హనుమంతుడు వేషధారణ శనివారం వేయించారు. ఈ సందర్భం గా పాఠశాల కరస్పాండెంట్ జాప నరేశ్ మాట్లాడుతు భారత దేశం భిన్నత్వము లో ఏకత్వం గల దేశమని, భారత దేశంలో అన్ని మతాలు సమానమే అని అన్నారు. ఈ కార్య క్రమములో అల్లె శంకర్, రేఖ, రాణి, రమ్య, వరుణ్ తేజ, నమిత, హజ్రa, బుష్ర, సమ్రీన్, సల్వా, మానస, ఉమాదేవి, విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.




## దుబ్బ రాజన్నను దర్శించుకున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ

**సూర్య జగిత్యాల**



సారంగాపూర్ మండలం పెంబట్ల శ్రీ దుబ్బరాజేశ్వర స్వామి దేవస్థానములో ప్రభుత్వ విప్, ధర్మపురి శాసనసభ్యులు అడ్లురి లక్ష్మణ్ కుమార్, శాసనమండలి సభ్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి శనివారం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యనిర్వహణా ధికారి వి.అనూష వారికి పండితులచే పూర్ణకుంభ స్వాగతము పలికారు. పూజల అనంతరము స్వామివారి శేష వస్త్రము, స్వామివారి చిత్రపటం ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి సారంగాపూర్ ఎస్ఐ తిరుపతి బందోబస్తు నిర్వహించారు.ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొద్దుపల్లి రాజన్న, కోనపూర్ సర్పంచ్ ఆకుల జమున రాజిరెడ్డి, వివిధ గ్రామాల నాయకులు, గ్రామ పెద్దలు, అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత రక్త నిర్ధారణ పరీక్షలు

**సూర్య ఇబ్రహీంపట్నం**



మండలంలోని వేములకుర్తి గ్రామంలో మార్కండేయ రైస్ డిపో,ఇబ్రహిపట్నం పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు చాట్ల గణేష్ అధ్వర్యం లో శనివారం విద్యార్థులకు రక్త నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ల్యాబ్ టెక్నీషియన్ రాంపెల్లి బాలరాజు సుమారు 100 మంది విద్యార్థులకు రక్త నిర్ధారణ పరీక్షలు చేశారు. అనంతరం గణేష్ మాట్లాడుతూ విద్యార్థులు తమ బ్లడ్ గ్రూప్ తెలుసుకొని ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానఉపాధ్యాయులు కోదండ పాణి, రాంపెల్లి బాలరాజు. రాధారపు దేవదాస్. మాజి వీడీసీ చైర్మన్ నాంపల్లి వేంకటాద్రి,గ్రామ అభివృద్ధి కమిటీ వైస్ చైర్మన్ కుంచాల రాజన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు శుద్ధ జల యంత్రం బహుకరణ

**సూర్య -కోరుట్ల**



కోరుట్ల మండలంలోని కల్లూరు గ్రామంలో ఉన్నటువంటి ప్రాథమికోన్నత పాఠశాలవిద్యార్థిని విద్యార్థుల సౌకర్యార్థం శుద్ధ జల పరికరాల్ని, శనివారం అదే గ్రామానికి చెందిన చిట్నేని శైలజ జగన్ రావుకీర్తిశేషులు మురళీధర్ రావు జ్ఞాపకార్థం అందజేశారు .పిల్లలకిమంచినీటి సౌకర్యాన్ని కల్పించాలని సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు గ్రామ సర్పంచ్ వన తడుపుల అంజయ్య తెలియజేశారు. ఈ కార్యక్ర మములో పాఠశాల ఉపాధ్యాయులు మోటూరి ప్రవీణ్, సతీష్, రాజేశ్వర్ రెడ్డి ,నాగరాజు, ఎస్ రాజేశ్వర్, రాజేశ్వరి పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల గుర్తింపు పై గ్రామ సభలు

**సూర్య- కోరుట్ల**

మండలంలోని గుమలాపూర్, వెంకటాపూర్, నాగుల పేట, సంఘం, ధర్మారం గ్రామాలలో శనివారం వివిధ శాఖల అధికారులు గ్రామంలో అభివృద్ధి పనులను గుర్తించి వాటిని ప్రారంభించేందుకు గ్రామ సభలను నిర్వహించారు.గ్రామాలలో షెడ్యూల్ ప్రకారంగా జీపీడీపీ 2024-25 గ్రామ సభ లు నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో గ్రామాల అభివృద్ధి కోసం శాఖల వారిగా సమాచారాన్ని సేకరించి సంకల్ప థీమ్ లకు సంబంధించి ప్రాధాన్యత వరుసలో పనులను గుర్తించారు . ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట నారాయణ ఎంపీడివో శ్రీనివాస్ ఎంపీవో నీరజ పర్యవేక్షించారు.ఈ సమావేశంలో ఆయా గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యుత్ శాఖ అధికారులు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మైనింగ్ కు అంతర్జాతీయ స్థాయిలో అపార అవకాశాలు

## -దేశ ఆర్థిక వ్యవస్థ మైనింగ్ పై ఆధారపడింది - సింగరేణి డైరెక్టర్ (పీ.పీ) వెంకటేశ్వర రెడ్డి

**సూర్య సెంటినరీ కాలనీ**

మైనింగ్ కు ఉజ్వల భవిష్యత్తు ఉందని, దేశంలోనే కాకుండా అంతర్జాతీయంగా అపారమైన అవకాశాలు ఉన్నాయని, మైనింగ్ విద్యార్థులు మైనింగ్ లో నైపుణ్యాన్ని, పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సింగరేణి సంస్థ డైరెక్టర్ (పీపీ) కే.వెంకటేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన మైనింగ్ డిపార్ట్మెంట్ విద్యార్థులు, మైనింగ్ ఇంజనీరింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సింగరేణి స్టూడెంట్ చాప్టర్ ను శనివారం ప్రారంభించారు. అలాగే కోల్ మైనింగ్ భవిష్యత్తు అనే అంశంపై సెమినార్ ఏర్పాటు చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డైరెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ మైనింగ్ స్టూడెంట్ చాప్టర్ ని ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ మైనింగ్ పై ఆధారపడి ఉందన్నారు. ఆర్థికంగా, సామాజికంగా బలపడాలంటే మైనింగ్ వ్యవస్థ అతి కీలకం



అన్నారు. ఇలాంటి సెమినార్లు విద్యార్థులకు ఎంతో ఉపయోగంగా ఉంటుంది అన్నారు. మినరల్స్ లో కోల్ అతి ముఖ్యమైనదనీ, నేడు థర్మల్ ద్వారా 50 శాతానికి పైగా విద్యుత్ ఉత్పత్తి జరుగుతుంది అన్నారు. ఆర్థిక వ్యవస్థ 5 ట్రిలియన్స్ కి చేరుకోవడం లో మినరల్స్ అతి ముఖ్యమైనది అనీ అన్నారు. సింగరేణిలో 85 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేరిన తర్వాత మళ్లీ లక్ష్యం తగ్గుతుందన్నారు. 57 మిలియన్ టన్నుల లక్ష్యం వద్ద ఆగిపోతుంది అన్నారు. త్వరలోనే సింగరేణి మైనింగ్ విద్యార్థులకు ఉద్యోగాలకై నోటిఫికేషన్ విడుదల చేస్తుందని, ఇందులో బాలికలకు సైతం అవకాశం కల్పిస్తున్నామని, పెద్ద మొత్తంలో మంథని విద్యార్థులు ఉద్యోగాలు దక్కించుకోవాలన్నారు. మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలకు సింగరేణి చేయూత ఎప్పుడు ఉంటుందన్నారు. అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఏఇఐఏ సెక్రెటరీ జనరల్ ఏ.నర్సయ్య ఎంఇఏఐ వివరాలను వెల్లడించారు. మొట్టమొదట ఒరిస్సాలో ఎంఈఏఐ ప్రారంభించడం జరిగిందని, ప్రారంభించడానికి గల కారణాలను వెల్లడించారు. దేశంలో 27 రీజనల్ చాప్టర్లు ఉన్నాయని, 6 వేలకు పైగా సభ్యులు ఉన్నారన్నారు. ఎంఈఏఐ మైనింగ్ విద్యార్థి వృత్తి నైపుణ్యం, పరిజ్ఞానం పెంపొందించడానికి దోహదం చేస్తుందన్నారు. దీని వల్ల విద్యార్థులకు ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తయన్నారు. కోల్ మైనింగ్ భవిష్యత్తుపై స్వాడో ఇన్ఫ్రా అండ్ మైనింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో సైరక్ జోసెఫ్ , డాక్టర్.లింగం పల్లి సాయి వినయ్, డాక్టర్. కుమార్ దొరేటి లు వివరించారు. కార్యక్రమం లో సింగరేణి సంస్థ ఆర్జీ-3, 2 జీ.ఎం లు నరేంద్ర.సుధాకర్ రావు, ఎల్.వి సూర్య నారాయణ, సింగరేణి చాప్టర్ సెక్రెటరీ ఏఎల్ఎస్వి సునీల్ వర్మ, మైనింగ్ విభాగాధిపతి డాక్టర్ సి.హెచ్.ఎస్.వి మూర్తి, మైనింగ్ విద్యార్థులు పాల్గొన్నారు. అతిథులను కళాశాల యజమాన్యం ఘనంగా సత్కరించింది.

## బిల్లులు విడుదల చేయకుంటేనే భోజన పథకాన్ని నిలిపివేస్తాం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



మధ్యాహ్న భోజన పథకం వేతన బిల్లులు విడుదల చేయకుంటే పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని నిలిపి వేస్తామని మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పూసల రమేష్ తెలిపారు. కాల్వ శ్రీరాంపూర్ మండలంలో మధ్యాహ్న భోజనం వర్కర్స్ గత నాలుగు నెలలుగా బిల్లులు రావడంలేదని నిరసిస్తూ ఎంఈఓ కార్యాలయం ముందు మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పూసల రమేష్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన వర్కర్స్ నిరసన వ్యక్తం చేసి సమ్మె నోటీసును అందజేశారు.ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పూసల రమేష్ మాట్లాడుతూ పెద్దపెల్లి జిల్లాలోని 14 మండలాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నిర్వహిస్తున్న కార్మికులకు గత నాలుగు నెలలుగా వేతనంలు రావడంలేదని కోడిగుడ్ల రేటు ఎనిమిది రూపాయలు పెరిగిందని ప్రభుత్వం మాత్రం ఐదు రూపాయలకే కట్టి ఇస్తుందని పాఠశాల ఉపాధ్యాయులు మాత్రం వారానికి రెండుసార్లు కోడిగుడ్లు పెట్టాలని వేధిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వమే కోడిగుడ్లను, గ్యాస్ ను సరఫరా చేయాలని మధ్యాహ్న భోజన వర్కర్స్ గౌరవ వేతనం 10,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులు విడుదల చేయకుంటే మధ్యాహ్నం భోజనం నిలిపివేస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజనం వర్కర్స్ యూనియన్ మండలాధ్యక్షురాలు జక్కుల రాజేశ్వరి, పోచమ్మ ,అనసూర్య, లక్ష్మీ ,పద్మ, ఐలక్క రాధ ,మల్లేశ్వరి, లలిత ,విజయ ,రాధ ,లక్ష్మి ,సరస్వతి, నీలక్క సుగుణ ,తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు స్వయ రక్షణ పై దృష్టి సారించాలి..

### -బేటీ బచావో..బేటీ పడావో అవగాహన కార్యక్రమం

**సూర్య-పెద్దపల్లి రూరల్**



విద్యార్థినీలు స్వయం సంరక్షణ విద్యలపై దృష్టి సారించాలని మహిళ సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ సుచరిత, ఫైనాన్షియల్ లిటరసి సంధ్య అన్నారు. మహిళ సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో పెద్దకల్వలలోని నోబెల్ పాఠశాలలో శనివారం జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బేటీ బచావో బేటీ పడావో పేరుతో కేంద్ర ప్రభుత్వం అమ్మాయిల భవిశ్యత్తు, విద్య, రక్షణ అంశాలపై అధిక ప్రాదాన్యత ఇస్తోందన్నారు. లింగ వివక్షత, భృణ హత్యలు, బాల్య వివాహాలు, హెల్ప్ లైన్ నంబర్స్ 181, 100, 1098, 14567, 155209, పోషక ఆహార విలువలు, పిసి, పిఎన్డిటి, పోక్సో, డివి చట్టం, సఖి సేవలు వంటి వాటిపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ పథకాలు, స్కిల్ డెవలప్మెంట్ ప్రాముఖ్యతపై పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎర్రోజు మోహన్ రాజా, కరెస్పాండెంట్ ప్రణీత, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు.

## గణిత పోటీలో విద్యార్థుల ప్రతిభ.

### - అభినందించిన ఎంఈఓ రాజయ్య.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా విద్యాశాఖ ఆదేశం మేరకు, గణిత ఫోరం ఆధ్వర్యంలో శనివారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి గణిత ప్రతిభా పాటవ పోటీల్లో పలువురు అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంఈఓ ఆరెపల్లి రాజయ్య అభినందించారు. కాల్వశ్రీరాంపూర్ మండలంలోని జిల్లా పరిషత్ హైస్కూళ్లు, ఆదర్శ పాఠశాల, కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) నుంచి 30 మంది విద్యార్థినీ, విద్యార్థులు మండల స్థాయి గణిత ప్రతిభాపాటవ పోటీల్లో పాల్గొన్నారు. మల్యాలలోని ఆదర్శ పాఠశాల, శ్రీరాంపూర్లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలకు నిర్వహించిన పోటీల్లో ఎం. శ్రీనిధి (మోడల్ స్కూల్ మల్యాల) ప్రథమ, డి. దివ్య (కేజీబీవీ శ్రీరాంపూర్) ద్వితీయ, ఎ. సౌమ్య (మోడల్ స్కూల్ మల్యాల) తృతీయ స్థానాల్లో నిలిచారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు నిర్వహించిన గణిత పోటీల్లో పెగడపల్లి హైస్కూల్ కు చెందిన ముగ్గురు విద్యార్థినీ, విద్యార్థులు పి. శ్రీనిధి ప్రథమ, ఎస్. అజయ్ కుమార్ ద్వితీయ, సిహెచ్ సతీష్ తృతీయ స్థానాల్లో నిలిచారు. మండల స్థాయి గణిత ప్రతిభాపాటవ పోటీల్లో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య, ఎఫ్ఎల్ఎన్ మండల నోడల్ అధికారి సిరిమల్ల మహేష్, కాల్వశ్రీరాంపూర్ జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు నరెడ్ల సునీత ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేసి, అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని సబ్జెక్టులకు గణితంతో సంబంధం ఉంటుందని, అందువల్ల పిల్లలు గణితం పట్ల ఆసక్తిని కనబరచాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇలాంటి పోటీలు నిర్వహించి మెరికల్లాంటి విద్యార్థినీ, విద్యార్థులను తయారు చేస్తున్నామన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని వారు కోరారు. మండల స్థాయిలో ఎంపిక కాబడిన విద్యార్థినీ, విద్యార్థులను జిల్లాస్థాయిలో జరిగే పోటీలకు పంపించనున్నట్లు ఎంఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో గణిత ఫోరం బాధ్యులు ఎం. సతీష్ కుమార్, బి. వెంకటస్వామి, వివిధ పాఠశాలల గణిత ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, పలువురు పాల్గొన్నారు.

## పలువురి కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే దాసరి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండలం పెద్దరాతుపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గొడుగు మల్లయ్య తండ్రి కొమురయ్య , అదేవిధంగా తాత రాజకొమురయ్య తండ్రి కొమురయ్య లు ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందగా బాధిత కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని మృతుల చిత్రపటాలకు పూలువేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన వెంట ఎంపీపీ నూనెటి సంపత్, నిదానపురం దేవయ్య, జిన్నా రాంచంద్రారెడ్డి, రావిశెట్టి సారయ్య, కొట్టె సంపత్,కుంట శ్రీకాంత్, కొత్తపల్లి సతీష్ తదితరులున్నారు.




## మహిళా సాధికారతకు ప్రతి ఒక్కరూ మద్దతు ఇవ్వాలి

### - కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ప్రతి మహిళ సాధికారత సాధించే అంశంలో ప్రతి ఒక్కరూ తమ వంతు మద్దతు అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఈ నెల 24న నిర్వహించు జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సంతకాల సేకరణ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ లు జే. అరుణశ్రీ, శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి పాల్గొని తమ వంతు పూర్తి మద్దతు తెలుపుతూ సంతకం చేశారు. అనంతరం మహిళా సాధికారత, బాలికా దినోత్సవం, బేటీ బచావో బేటీ పడావో గోడ ప్రతులను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సంతకాల సేకరణ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, డి.ఆర్.డి. ఓ. శ్రీధర్, డి.పి. ఓ. చంద్రమౌళి, కలెక్టరేట్ ఏ. ఓ. శ్రీనివాస్, తహశీల్దార్లు, ఇతర జిల్లా అధికారులు, డి.హెచ్.ఈ. డబ్ల్యూ. కో ఆర్డినేటర్ దయా అరుణ, జెండర్ స్పెషలిస్ట్ జే.సుచరిత, సి.హెచ్. స్వప్న, ఫైనాన్స్ లిటరసీ స్పెషలిస్ట్ ఎస్.సంధ్యా రాణి, అకౌంటెంట్ ఎం. సమత, తదితరులు పాల్గొని సంతకాలు చేశారు

## ఇంటింటికి అయోధ్య రాముల వారి అక్షింతలు

**సూర్య-పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి మండలం లోని పెద్దబొంకూర్ గ్రామంలో గడపగడపకు అయోధ్య రాముల వారి అక్షింతలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు తిరుకోవల్లూరి శ్రీనివాస మూర్తి, ఉత్సవ కమిటీ అధ్యక్షులు మిట్టపల్లి శ్రీనివాస్, సిపెల్లి శ్రీనివాస్, గర్రెపల్లి రవిశాస్త్రి, వేముల సురేష్, బైరీ శ్రావణ్,కళవెన శ్రీకాంత్, లిఖిత్, తోటపల్లి గణేష్, అక్షయ్, సదానందం, దామరకుంట శ్రీనివాస్, సత్యనారయణ,పవన్, దీవిన్, కృష్ణమాచారి, సంపత్,వెంకటేష్,బాలు, కృష్ణం రాజు, నిమ్మల అనిల్,శేఖర్ ,కారుపాకల వినోద్ , అరవింద్, బొయిని రాజు, అశోక్,బంటి ,కదారి సతీష్,చారి,మిట్టపల్లి అజయ్,శీలం అజయ్,తదితరులు పాల్గొన్నారు.

## అత్యధిక ఉత్పత్తి మరియు రవాణా సాధించిన ఓసిపి-1 ప్రాజెక్టు

**సూర్య సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ లో 2023-2024 వ ఆర్థిక సంవత్సరానికి ఆర్జీ-3 ఏరియాలోని ఓసిపి-1 ప్రాజెక్టు శుక్రవారం రోజున 10500 టన్నుల బొగ్గు ఉత్పత్తి కి గాను 15,716 టన్నులు ఉత్పత్తి చేసి అత్యధిక ఉత్పత్తి, అదే విధంగా 26000 టన్నుల బొగ్గు (13 రేకులకు) గాను 37058 టన్నులు (18 రేకులు) రవాణా చేసి అత్యధిక రవాణా చేయడం జరిగిందని ప్రాజెక్ట్ ఆఫీసర్ నలజాల రాధాకృష్ణ ఒక ప్రకటనలో తెలిపా రు.ఉత్పత్తి మరియు రవాణాలో ఈ ఘనత సాదించేందుకు దోహదపడిన మరియు కృషి చేసిన ప్రాజెక్ట్ ఆఫీసర్, మేనేజర్ మరియు ఓసిపి-1 సిహెచ్పి ఉద్యోగులను, సూపెర్వైసర్లను, అధికారులను, దీనికి సహకరించిన, యూని యన్లను, జీఎం నరేంద్ర సుధాకర్ రావు ప్రత్యేకంగా అభినందించారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ ఆర్జీ-3 ఏరియా నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలని కోరారు.

## గ్రూప్స్ శిక్షణకు దరఖాస్తు గడువు 24 వరకు పొడిగింపు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో అందించే ఉచిత గ్రూప్ శిక్షణ కొరకు దరఖాస్తు గడువు జనవరి 24 వరకు పొడగించడం జరిగిందని కరీంనగర్ బీసీ స్టడీ సర్కిల్ సంచాలకులు డాక్టర్ యం.రవికుమార్ శనివారం తెలిపారు. కరీంనగర్ బీసీ స్టడీసర్కిల్ ఆధ్వర్యంలో గ్రూప్-1, 2, 3, 4 ఫౌండేషన్ కోర్సుకు ఉచిత శిక్షణనిస్తున్నామని, ఆసక్తి గల అభ్యర్థులు %bcstudy circle. cgg.gov.in% వెబ్ సైట్ నందు ఈ నెల 24లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. కరీంనగర్ బీసీ స్టడీ సర్కిల్లో శిక్షణ కోసం డిగ్రీ అర్హత కలిగిన ఉమ్మడి కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాలకు చెందిన నిరుద్యోగ యువతీ, యువకులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అభ్యర్థుల ఎంపిక రిజర్వేషన్, డిగ్రీలో వచ్చిన మార్కుల ఆధారంగా ఉంటుందని, మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ :0878 - 2268686 లో, బీ.సి. స్టడీ సర్కిల్ నూతన భవనం, కరీంనగర్ కార్యాలయం ఆఫీసు వేళల్లో సంప్రదించాలని కరీంనగర్ బీసీ స్టడీ సర్కిల్ సంచాలకులు తెలిపారు.

# 100 కోట్ల దోపిడీపై సిబిఐ విచారణ చేపట్టాలి

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ నాయకులు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జె. ప్రవీణ్ టోనీ మాట్లాడుతూ వస్త్ర పరిశ్రమ సంక్షోభానికి కేటీఆరే కారణం, బతుకమ్మ చీరల్లో 100 కోట్ల దోపిడీ జరిగిందని, సిబిఐతో విచారణ చేపట్టాలని ముఖ్యమంత్రి కోరుతామని తెలిపారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వంతో యుద్ధం చేస్తా బకాయిలు తెప్పిస్తా,హామీలు అమలు చేయిస్తాం అని కేటీఆర్ అనడం సిగ్గుచేటు సిరిసిల్ల అంటేనే చేనేతకు ఖిల్లా ఎంతో మంది పద్మశాలిల కుటుంబాలకు నెలవు, 50 శాతం సబ్సిడీ ఇచ్చి చేనేత రంగాన్ని అభివృద్ధి చేసిన ఘనత గతంలో కాంగ్రెస్ ప్రభుత్వనిది, నేత కార్మికుల మీద కమిషన్ దోచుకోవడానికి కొత్త పథకాలు తెచ్చింది కేటీఆర్.1, 4 నెలలు మాత్రమే పని కల్పించారు..200 కోట్లు ఇస్తే దొంగతనంగ మాక్స్ సోసిట్ లను అడ్డపెట్టుంకొని వంద కోట్లు దోచుకున్నారు.మీరు ప్రభుత్వంలో ఉండి 275 కోట్ల బకాయిలు ఎందుకు ఇవ్వలేదు కొంత మంది బడా సెట్ల జేబులు నింపడానికి బానిసలుగా చేసుకొని కెటిఆర్ కొత్త పథకాలు అమలు చేసిండు.వస్త్ర పరిశ్రమ బందు కావడానికి కారణం మీరు కాదా కేటీఆర్,మీరు చేసిన తప్పును కాంగ్రెస్ ప్రభుత్వంపై నెట్టడం హేయం,గతంలో లాగే చేనేత కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగ ఉంటుంది.బడా సేట్ల కోసం కేటీఆర్ పన్నిన కుట్రలో నేత కార్మికులు బలి కావద్దు,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,కేకే మహేందర్ రెడ్డి నేతన్నల సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు..త్వరలోనే పరిష్కారం అవుతుంది.మీరు చేసిన తప్పులు మా పార్టీ పై నెట్టుతే ఊరుకొం ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ టోనీ, మండల నాయకులు మోర లక్ష్మిరాజం, సామల గణేష్,ఎాెర రాజు, ఎంపీటీసీ బైరినేని రాము, జిల్లా యూత్ నాయకులు మునిగల రాజు, చుక్క శేఖర్,అరెపల్లి బాలు,నాయకులు సత్తు శ్రీనివాస్ రెడ్డి, మైనార్టీ అధ్యక్షులు ఇక్బాల్ ,మండల యూత్ అధ్యక్షులు ఎగుర్ల ప్రశాంత్,ముక్క శ్రీనివాస్, చిలుక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## యాదవ సంఘం భవనానికి 50 వేల ఆర్థిక సాయం అందజేసిన వరాల నర్సింగం

**సూర్య బోయిన్పల్లి**



బోయినపల్లి మండలం మల్లాపూర్ అనుబంధ గ్రామం రేగులపల్లె లో గొల్ల కుర్మ సంఘ భావననికి గత శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా చొప్పదండి శాసనసభ్యులు గా మేడిపల్లి సత్యం విజయం సాధిస్తే గొల్ల కుర్మ సంఘ భవనానికి మల్లాపూర్ గ్రామ వాస్తవ్యులు జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వరాల నర్సింగం ఇచ్చిన మాట ప్రకారం గొల్ల కుర్మ సంఘ భవన నిర్మాణానికి యాభై వేల (50000) ఆర్థిక సహాయం కాంగ్రెస్ పార్టీ నాయకులు వరాల నర్సింగం మిత్రబృందం ఆధ్వర్యంలో గొల్ల, కుర్మ సంఘ సభ్యులకు అందించడం జరిగింది.ఈ సందర్భంగా బోయినపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణ రెడ్డి మాట్లాడుతు జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు వరాల నర్సింగం మానువాడ, మల్లాపూర్, కొత్తపేట గ్రామాలతో పాటు మండలం లో ఎంతో మంది నిరుపేదలకు ఆర్థిక సాయం అందిస్తు ఆపద సమయంలో నేను ఉన్న అని భరోసా కల్పిస్తూ ఈ రోజు గొల్ల కుర్మ సంఘ భవనానికి తన వంతు గా 50000 వేల రూపాయలు ఇవ్వటం చాలా సంతోషం వారికి ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ తరుపున మల్లాపూర్ ,రేగులపల్లె గ్రామ ప్రజల తరపున యాదవ సంఘం తరపున హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ద్వారా కూడా యాదవ సంఘ భవనానికి నిధుల మంజూరుకు మా వంతుగా కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో బోయినపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు వన్నెల రమణ రెడ్డి,మల్లాపూర్ గ్రామ ఉపసర్పంచ్ ఆకుల వనిత నాగయ్య ,మండల కాంగ్రెస్ నాయకులు బోయిని ఎల్లేష్,వరాల వెంకటేశం, దాసరి బాబు,మాధవ రెడ్డి, ఐల శివరాం. ఐల మహేష్ కృష్ణ గొర్రె కిషన్, జంగిటి బాలయ్య ,రమేష్, మహేందర్, అంజనకుమార్, బత్తిని సంపత్ ,శ్రీనివాస్, జంగిటి సాగర్, ద్వితీయ చంద్ ,మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు ఐరెడ్డి రాజ్యలక్ష్మి,మణెమ్మ,యువజన కాంగ్రెస్ నాయకులు నాగుల వంశీ గౌడ్,నిమ్మ వినోద్ రెడ్డి, యాదవ సంఘ నాయకులు వట్టే పోచమల్లు, నక్క ఐలయ్య , కోరే కనుకయ్య, రాజు, కనుకయ్య, హరీష్, ఏనుగుల కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.

## తరగతి గది పిల్లలతోనే దేశాభివృద్ధి

**- శ్రీనివాస్ దీక్షితుల, మండల విద్యాధికారి**

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను మండల విద్యాధికారి శ్రీనివాస్ దీక్షితులు ఆకస్మిక తనిఖీ చేసి విద్యార్థుల అభ్యసన ,ఉపా ధ్యాయుల బోధనలను ప్రత్యక్షంగా పరిశీలించారు. పాఠశాల విద్యార్థుల ప్రగతి నివేదికలను రికార్డులను పరిశీలించారు.అనంతరం శ్రీనివాస్ దీక్షితుల మాటా ్లడుతూ ఉపాధ్యాయులు ప్రణాళికాబద్ధంగా, విశాను సారంగా ,పాఠ్యాంశాల బోధన చేయాలని విద్యార్థులలో కనీస సామర్థ్యాలతో పాటు సమగ్ర మూర్తిమత్వ వికాసం జరగాలని, తరగతి గదిలోనే దేశాభివృద్ధి జరుగుతుందని అనగా తరగతి గదిలోని విద్యార్థుల విద్యా ప్రగతి దేశాభివృద్ధికి సూచికలని, తరగతి గదిలోని పిల్లల అభివృద్ధి దేశాభివృద్ధి అని, విద్యార్థులను పోటీ పరీక్షల స్థాయి విద్యను అందించుటకు ప్రతి ఉపాధ్యా యుడు కృషి చేయాలని ,ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ఉపాధ్యాయులు నాణ్యమైన విద్య అందిస్తూ తల్లిదండ్రుల విశ్వాసాన్ని చూరగొ ణాలని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి సహకరించాలని "పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీనారాయణ ఉపాధ్యాయులు నరేష్ ముఖేష్, రవి పాల్గొన్నారు.



## అనాథ పిల్లలను బడికి పంపాలి

**సూర్య వేములవాడ**

దేవాలయ పరిసరాల్లో అనాథ పిల్లలు కనిపిస్తే బడికి పంపించేందుకు తమను సంప్రదించాలని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం పేర్కొన్నారు. శనివారం శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన ప్రాంగణంలో మహిళా శిశు దివ్యాంగుల వయోవృద్ధుల మరియు ట్రాంజెండర్స్ వ్యక్తుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవస్థానం పరిసరాలలో అనాథ పిల్లలు పారిపోయిన పిల్లలు చేసే పిల్లలను గుర్తించి వారికి రక్షణ కల్పించాలని, పాఠశాలలో చేర్పించాలని తెలియజేశారు. వృద్ధులు బిక్షాటన చేయకుండా చూడాలని తెలిపారు. అలాగే ఒంటరి మహిళలు, వృద్ధుల కోసం ఎల్లారెడ్డిపేట, మండపల్లిలో గల వృద్ధాశ్రమంలో చేర్పించాలని తెలియజేశారు. బాల్య వివాహాలు జరగకుండా చూడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మధుసూదన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బాలల సంక్షేమ సమితి సభ్యులు పున్నం చందర్ గారు, కాజా పాషా గారు, వేములవాడ సిఐ కరుణాకర్, సిడిపిఓ ఎల్లయ్య, ఏసి డిపిఓ సుచరిత, ఎల్ వో రఫీ, దేవస్థానం ఈఈ రాజేష్ డి ఈ రఘునందన్ ఏఈఓ లు హరికృష్ణ , జయ కుమారి, శ్రీనివాస్, ప్రతాప్ నవీన్ ఆలయ పర్యవేక్షకులు గోలి శ్రీనివాస్ సిరిగిరి శ్రీరాములు నటరాజ్ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కరకట్ట బాధితులను ఆదుకుంటాం

**- కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

సిరిసిల్ల పట్టణంలో మిడ్ మానేరు కరకట్ట కారణంగా భూములు కోల్పోయిన వారికి పరిహారం అందించేందుకు కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి అన్నారు.శనివారం సిరిసిల్ల పట్టణంలో మానేరు వాగు తీరాన మిడ్ మానేరు ప్రాజెక్టు లో భాగంగా నిర్మించిన కరకట్టను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు భూమిని కోల్పోయిన రైతుల తో ఆయన మాట్లాడారు. వారికి ప్రభుత్వం తరఫున న్యాయం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. మిడ్ మానేరు కరకట్టను సరైన పద్ధతిలో నిర్మించకపోవడం వల్ల ప్రాజెక్టులో నీళ్లు ఉన్నప్పుడు కరకట్ట అవతల వైపు ఉన్న భూములు సిపేజీ వల్ల ముంపుకు గురై వ్యవసాయం చేసుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సిరిసిల్ల పట్టణంలో మురుగు కాలువ నీరు కూడా కరకట్ట వద్ద నిలిచిపోయిందని, దీనికి కూడా శాశ్వత పరిష్కారం చూపిస్తామని ఆయన వెల్లడించారు. కేకే మహేందర్ రెడ్డి వెంట కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు నాగుల సత్యనారాయణ గౌడ్, పట్టణ అధ్యక్షులు చోప్పదండి ప్రకాష్, పార్టీ నాయకులు ఆకునూరి బాలరాజు, మ్యాన ప్రసాద్,వేల్ముల తిరుపతిరెడ్డి, అడ్డగట్ల శంకర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు కాముని వనిత తదితరులు ఉన్నారు.



## పిల్లలకి పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల పట్టణంలోని రెయిన్బో ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్లో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి, కౌన్సిలర్లు గడ్డం చందన భగవాన్,గుండ్లపల్లి నీరజ పూర్ణచందర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని,వారికి బాల్య దశ నుండే పౌష్టిక ఆహారం యొక్క విశిష్టత ను తెలియజేస్తూ ఆరోగ్యవంతమైన ఆహారాన్ని తీసుకునేలా విద్యార్థులకు అవగాహన కల్పించాల ని అన్నారు.ఫుడ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్న రెయిన్బో ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ ను అభినందించారు.తల్లి దండ్రులు పిల్లలకు మన సాంప్రదాయక వంటకాలను పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని, అన్నారు. పిల్లల కు పౌష్టికాహారాన్ని అందించినప్పుడే ఆరోగ్యం, శారీరక మానసిక ఎదుగుదల బాగుంటుందని అన్నారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన ఆహార పదార్థాల ప్రదర్శనను తిలకిస్తూ ఆయా వంటకాల యొక్క ప్రాముఖ్యతను,తయారీ విధానలను తెలుసుకొని విద్యార్థులను అభినందిం చారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గుండ్లపల్లి పూర్ణ చందర్,రెయిన్బో స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మందుబాబులకు జైలు శిక్ష

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ 21 మందికి జైలు శిక్షతో పాటు జరిమానా విధిస్తూ సిరిసిల్ల ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ సోమవారం తీర్పు చెప్పారు. డిసెంబర్ 1 నుండి జనవరి 19 తేది వరకు సిరిసిల్ల పరిధిలో పోలీసులు తనిఖీలు నిర్వహించగా 50 మంది మందుబాబులు పట్టుబడ్డారు. వీరిని పోలీసులు శనివారం కోర్టులో ప్రవేశపెట్టగా ఇద్దరికీ మూడు రోజుల జైలు శిక్షతో పాటు రూ. 3000 జరిమానా, 5 మందికి రెండు రోజుల జైలు శిక్షతో పాటు ఒక్కక్కరికి 5000 రూపాయల జరిమానా విధించారు. 12 మందికి ఒక రోజు జైలు శిక్ష తో పాటు రూ. 3000 జరిమానా, ఇద్దరికీ రెండు రోజుల జైలు శిక్ష తో పాటు రూ. 3000 జరిమానా విధించారు.మొత్తం 21 మందికి జైలు శిక్ష జరిమానా విధించినట్లు సిరిసిల్ల టౌన్ సిఐ రఘుపతి ఒక ప్రకటనలో తెలిపారు.

## హెూటల్ యజమాని భీమయ్యను శాలువాతో సత్కరించిన ఎమ్మెల్యే

**సూర్య బోయినపల్లి**



గంగాధర మండల కేంద్రంలో భీమయ్య చాయ్ హెూటల్లో నాయకులతో కలిసి శనివారం ప్రజలను పలకరిస్తూ టీ త్రాగి హెూటల్ యజమాని భీమయ్యను శాలువా కప్పి సత్కరించిన చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం. ఆయనతో పాటు హరికృష్ణ తదితరు నాయకులు ఉన్నారు.

## నిర్దేశిత గడువులోగా సీఎంఆర్ సరఫరా పూర్తి చేయాలి

**- అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యా నాయక్**

**సూర్య కోనరావుపేట**



నిర్దేశిత గడువు ఈ నెల 31 లోగా కస్టమ్ మిల్లింగ్ రైస్ సరఫరా పూర్తి చేయలని జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యా నాయక్ రైస్ మిల్లర్లను ఆదేశించారు. శనివారం ఆయన కోనరావుపేట మండలం కొలనూర్ లోని రైస్ మిల్లులను పౌర సరఫరాల శాఖ అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు.భారత ఆహార సంస్థ(ఎఫ్సీఐ)కి రైస్ మిల్లర్ లు సరఫరా చేయాల్సిన బియ్యం నిర్దేశిత గడువు ఈ నెల 31 వ తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. రోజువారీగా లక్ష్యం నిర్దేశించుకుని బియ్యం సరఫరా ప్రక్రియ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. తనిఖీలో జిల్లా పౌరసరఫరాల అధికారి జితేందర్ రెడ్డి, మేనేజర్ జితేంద్ర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ - జి.పి.డి.పి జిల్లా స్థాయి శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని, ఒకే రోజు మార్పు సాధ్యం కానప్పటికి నిరంతరాయంగా కృషి చేయడం వల్ల రాబోయే 6 నెలలు, సంవత్సర కాలంలో అద్భుత ఫలితాలు వస్తాయని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్షా సమావేశం, జి.పి.డి.పి శిక్షణా కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి పాల్గొన్నారు. గ్రామంలో నివసించే ప్రజలు ఆరోగ్యవంతంగా ఉండాలంటే ఆ గ్రామంలో పారిశుధ్య నిర్వహణ సమర్థవం తంగా ఉండాల్సిన అవసరం ఉందని, జిల్లాలో పారిశుద్ధ్య నిర్వహణ పట్ల సంబంధిత అధికారు లు, సిబ్బంది మంచి పనితీరు కనబరుస్తున్నారని, భవిష్యత్తు కాలంలో మరింత మెరుగైన దిశగా పారిశుధ్య నిర్వహణ చేయుటకు చర్యలు తీసుకోవాల్సి ఉందని అన్నారు.గ్రామంలో చెత్తను బయట వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు.చెత్త సేకరణ సమయంలో





తడి, పొడి చెత్త వేరువేరుగా సేకరించాలంటే తప్పనిసరిగా ఇంటి వద్ద నుంచే ప్రజలు తడి, పొడి చెత్త వేరు చేసి ఇవ్వాల్సి ఉంటుందని, తడి, పొడి చెత్తపై ప్రజలకు విస్తృతస్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామంలో స్వయం ఉపాధి మహిళలు, వార్డు సభ్యులు, ప్రజా ప్రతినిధుల ద్వారా తడి, పొడి చెత్త వేర్వేరు చేయడం వల్ల కలిగే లాభాలు గురించి అవగాహన కల్పించాలని కలెక్టర్ అన్నారు. ప్రతి మండలంలో రిసోర్స్ సెంటర్ ఏర్పాటు చేసి పొడి చెత్తను సేకరించి పంచాయతీకి ఆదాయం సమకూర్చవచ్చని కలెక్టర్ అన్నారు. గ్రామాలలో నిర్మించిన డంప్ షెడ్లకు అప్రోచ్ రోడ్డు ఉండాలని, లేనిపక్షంలో ఉపాధి హామీ నిధుల క్రింద సిసి రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీధర్, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, సి.పి. ఓ. రవీందర్, మునిసిపల్ కమిషనర్ లు, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శిలు మండల పంచాయతీ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**- ఆదివారం పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఓటరు క్యాంప్ ఏర్పాటు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శనివారం కరీంనగర్ పట్టణంలోని వావిలాల పల్లిలో ఆల్ఫోర్స్, శ్రీ చైతన్య కళాశాలలో ఏర్పాటుచేసిన ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో శనివారం, ఆదివారం అన్ని పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక ఓటరు నమోదు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఆదివారం ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్న ఈ ప్రత్యేక క్యాంపును అర్హులైన, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. ఫామ్ 6 ద్వారా వారి దరఖాస్తును బిఎల్ఓ లకు అందించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఆర్డిఓ మహేశ్వర్, ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ సంధ్య రాణి, కరీంనగర్ అర్బన్ తహసిల్దార్ రమేష్, బిఎల్ఓ లు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ను కలిసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని:**



రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను శనివారం హైదరాబాదులో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కలిసి ఇక్కడ మహాత్మా జ్యోతి బాపూలే విద్యాలయం ఏర్పాటుతో పాటు ఆర్టీసీ బస్ స్టేషన్ ను మోడల్ స్టేషన్ గా పునర్మించాలని కోరారు. దాదాపు 30 ఏళ్ల క్రిందట ప్రజా రవాణా సౌకర్యార్థం ఏర్పాటుచేసిన బస్టాండ్ శిథిలావస్థకు చేరుకుందని, 30 ఏళ్లుగా ఇక్కడ క్రమేపి జనాభా పెరుగుతుం డడంతో ప్రజా రవాణాకు ఇబ్బందిగా మారిందని గుర్తు చేశారు. ఉత్తర తెలంగాణలోనే ఆర్టీసీ సంస్థకు మంచి ఆదాయాన్ని సమకూర్చుతున్న గోదావరిఖని ఆర్టీసీ బస్టాండ్ ను మాడల్ బస్టాండ్ గా పునర్మించాలని మంత్రిని విజ్ఞప్తి చేశారు. అలాగే స్థానిక బస్టాండ్ ఆవరణలో ఆర్టీసీ ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసి వ్యాపార కార్యకలాపాలు జరిపినట్లైతే సేల్స్ ఎక్కువగా ఉండి సంస్థకు ఆదాయం వస్తుందని తెలిపారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని బడుగు బలహీన వర్గాల నిరుపేద విద్యార్థులకు ఇంకా మెరుగైన విద్యార్థి అందించేందుకు మహాత్మా జ్యోతిరావ్ బాపూలే విద్యాలయాన్ని రూ.35 కోట్లతో ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందించాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మంత్రిని కోరారు. అనంతరం మహాత్మా జ్యోతిబాపూలే విద్యాలయం, ఆర్టీసీ బస్టాండ్ ను మోడల్ బస్టాండ్ గా తీర్చిదిద్దాలంటూ మంత్రికి వినతి పత్రం అందజేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనివ్వాలి

**- కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు అధిక ప్రాధాన్యతను ఇవ్వాలని కలెక్టర్ ముజామిల్ ఖాన్ అన్నారు. ప్రభుత్వం ద్వారా ప్రజలకు వివిధ సేవలు నిర్దేశిత సమయంలో అందే విధంగా చర్యలు తీసుకోవాలని, ఒకే అంశంపై ప్రజలు పలుమార్లు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి రావద్దని అన్నారు. ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందే వివిధ సేవలపై శనివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ , అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ భూములు, వాటి ప్రస్తుత స్థితిగతులపై సమగ్ర నివేదిక తయారుచేసి సమర్పించాలని కలెక్టర్ తహసీల్దారులను ఆదేశిం చారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను వారం రోజుల లోగా పరిష్కరించాలని, సంబంధిత దరఖాస్తుకు పరిష్కారం చూపలేని పక్షంలో ఆ కారణాలను తెలియజేస్తూ వారికి లేఖ రాయాలని, ప్రజల సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత కల్పించాలని కలెక్టర్ సూచించారు. సీఎంఓ కార్యాలయం నుంచి వచ్చే దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని, ప్రజలు ఒకే దరఖాస్తుపై పలుమార్లు ప్రభుత్వ కార్యాలయాల చుట్టు తిరగకుండా చూడాలని అన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తులు సకాలంలో పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్టిలో ఉంచుకొని ఓటర్ నమోదు కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఈ సమావేశంలో తహసిల్దార్ లు, కలెక్టరేట్ ఏ.ఓ. శ్రీనివాస్, కలెక్టరేట్ కార్యాలయ సి సెక్షన్ పర్యవేక్షకులు ప్రకాష్, డి.టి. ప్రవీణ్, రెవెన్యూ అధికారులు, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే మరిపెల్లి రిజర్వాయర్ పనులు

**- మల్లారం, మర్రిపెల్లి గ్రామాల్లో కృతజ్ఞత ర్యాలీలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య వేములవాడ**



మరిపెల్లి రిజర్వాయర్ పనులు త్వరలోనే ప్రారంభం అవుతున్నాయని అని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం వేములవాడ రూరల్ మండలం మల్లారం,మర్రిపెల్లి గ్రామంల్లో కృతజ్ఞత ర్యాలీలో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు. మల్లారం గ్రామంలో కాంగ్రెస్ జెండాను ఆవిష్కరిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తన విజయానికి అహర్నిశలు కృషి చేసిన ప్రజానికానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇంత గొప్ప విజయాన్ని కట్టబెట్టిన మీకు రుణపడి ఉంటాను అన్నారు. గతంలో ఉన్నట్టుగానే మీ ఇంటి బిడ్డగానే మీ మధ్యలో ఉంటూ మీకు సేవ చేస్తానని అన్నారు.. పేదప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు. గత ప్రభుత్వం అభివృద్ధి పేర 6 లక్షల కోట్లు అప్పు చేసి రాష్ట్రాన్నీ అప్పుల ఊబిలోకి నెట్టిన ఘనత వారికే దక్కిందని అన్నారు. గత ప్రభుత్వం ఇష్టానుసారంగా అప్పులు చేసి కనీసం మున్సిపా లిటీలకు కరెంట్ బిల్లు కట్టలేని దుస్థితిని తెచ్చింది అన్నారు. ఇక్కడ ప్రాంత సమస్యలపై ఆందోళన చేసిన వాడిగా ఇక్కడి రైతాంగానికి మేలు జరిగే మరి పెల్లి చెరువు రిజర్వాయర్ పనులు త్వరలోనే ప్రారంభమవు తాయని అన్నారు. దీనివల్ల చాలా వరకు గ్రామాల్లో త్రాగునీటికి త్రాగునీటికి ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయన్నారు. ఎన్నికల ప్రచార



సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఆరోగ్యానికి అమలు చేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే మొదటగా మహిళా తల్లులకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం,ఆరోగ్య శ్రీ పరిమితి రూ. 10 లక్షల వరకు పెంపు జరిగిందని అన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఆసక్తి రాజకీయ ఘట్టానికి వేదికైన కాల్వ శ్రీరాంపూర్..!

**- 15 ఏళ్ల తర్వాత మళ్లీ పునరావృత్తం.**

**- మీరే కానీయండి... అంటే లేదు లేదు మీరే కానీయండి అంటూ ప్రారంభోత్సవాలు.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**





అన్నా మీరే కానివ్వండి... లేదు లేదు మీరే కానివ్వండి అంటూ ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే లు ఒకరికొకరు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఇచ్చిపుచ్చుకున్న మర్యాదకు ఆసక్తి రాజకీయ ఘట్టానికి కాల్వ శ్రీరాంపూర్ వేదికైంది. శుక్రవారం కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి, ఆరేపల్లి గ్రామాలతో పాటు నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, ఉమ్మడి జిల్లా శాసనమండలి సభ్యులు తానుపర్తి భాను ప్రసాద్ రావులు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనులను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించే సమయంలో అన్నా మీరే కానివ్వండి. అంటూ ఎమ్మెల్యే, లేదు లేదు మీరే రిబ్బన్ కట్ చేయండి అంటూ ఎమ్మెల్సీ. ఒకరి చేతి నుండి ఒకరు కత్తెరను ఇచ్చి పుచ్చుకోవడం కొత్త రాజకీయ వేదికకు నాంది అయింది. అదే కాకుండా అధికార పక్షం కాంగ్రెస్ ఎమ్మెల్యే విజయ రమణారావు, ప్రతిపక్ష పార్టీ బి ఆర్ ఎస్ ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు లు ఒకే వేదికపై మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధిలో ఇద్దరము



కలసి పనిచేస్తామని, వేరువేరుగా ప్రకటించడం కాంగ్రెస్ ,టిఆర్ఎస్ కార్యకర్తల్లో ఆనందం రేకెత్తించింది.గత 15 ఏళ్ల క్రితం అధికార కాంగ్రెస్ ఎమ్మెల్సీగా భాను ప్రసాద్ రావు, ప్రతిపక్ష పార్టీ టిడిపి ఎమ్మెల్యేగా విజయ రమణారావు కలిసి పనిచేశారు. అయితే ప్రస్తుతం విజయ రమణారావు అధికార పార్టీ ఎమ్మెల్యేగా, భాను ప్రసాద్ రావు ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్సీగా కొనసాగుతున్నారు. ప్రతిపక్ష పార్టీ, అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు ఒకే వేదికపై నవ్వులు పంచుకోవడం, ఒకరికొకరు మర్యాద ఇచ్చిపుచ్చుకోవడం, మీరే అన్నా అంటే మీరే అన్నా అని సంబోధించుకోవడం, ఇద్దరు కలిసి బడి పిల్లలకు భోజనం వడ్డించడము, స్థానిక ప్రజా ప్రతినిధులు సైతం ఒకే వేదికపై ఇద్దరికీ సన్మానాలు చేయడం, లాంటి ఆసక్తికరమైన సంఘటనలు ఒక అద్భుత రాజకీయానికి వేదికైందని గ్రామస్తులు,మండల ప్రజలు, ఇరు పార్టీల నాయకులు గుసగుసలు పెట్టుకున్నారు. ఎక్కడ చూసినా అధికార, ప్రతిపక్ష పార్టీల ప్రజా ప్రతినిధులు ఒకే వేదికపై ఉండవలసి వస్తే బెదురు బెదురు చూపులు, ఆక్రోశాలు, విమర్శలు, చలోక్తులు, ఎత్తి పొడవడం, లాంటివి వేదికలపై చూస్తూనే ఉంటాం. కానీ శుక్రవారం ఆసక్తి రాజకీయ ఘట్టానికి కాల్వ శ్రీరాంపూర్ ఒక వేదిక అయిందని, అదేవిధంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు కలిసి అభివృద్ధి కి కృషి చేస్తాననడం ఏది ఏమైనా మండల ప్రజలను సంతోషపరిచింది.

# అభివృద్ధి పనులకు భూమి పూజ

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణంలోని 23వ వార్డు మనోహర్ హాస్పిటల్ ఎదురుగా 14th ఫైనాన్స్ నిధులు ఆరు లక్షలు, టి యు ఎఫ్ ఐ డి సి నిధులు 3 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులకు శనివారం మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి రాజు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ హాస్పిటల్స్ పరిసర ప్రాంతాలు ప్రజలతో ఎప్పుడూ రద్దీగా ఉండడం వలన గుంతలు గుంతలుగా ఉన్న రోడ్లతో ప్రజలకు వచ్చి పోయే వాహనాదారులకు ఇబ్బంది అవుతుందని ఇక్కడ నివసిస్తున్న ప్రజలు మా దృష్టికి తీసుకురావడంతో మా పాలకవర్గం అనుమతితో నిధులు కేటాయించి గతంలోనే టెండర్ పూర్తి అయి ఎలక్షన్ కోడ్ కారణంగా పనులను ప్రారంభించ లేకపోయామని శనివారం 9 లక్షల రూపాయల నిధులతో భూమి పూజ చేసి పనులు ప్రారంభించడం జరిగిందని ఇప్పటికే పట్టణంలో టి యు ఎఫ్ ఐ డి సి నిధులు 20 కోట్ల రూపాయలతో ఇబ్బందికరంగా ఉన్న వార్డులలో అంతర్గత రోడ్లు సిసి డ్రైనేజీలు నిర్మించడం జరిగిందని అన్నారు. రానున్న రోజుల్లో మిగతా వార్డులలో, విలీన గ్రామాల్లో అవసరం ఉన్నచోట సిసి రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తామని అభివృద్ధి పనుల నిధుల కోసం గత నెలలో జరిగిన మునిసిపల్ సాధారణ సమావేశానికి వచ్చిన ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు విన్నవించగా వారు సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నిధుల మంజూరీకి కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ అన్వేష్ ఏఈ నర్మద రిపోర్టర్ బాబు నాగుల యాదగిరి శ్రీనివాస్ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## గాడిశేలపేట గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ఠాపన.

**సూర్య ఎండపల్లి**



మడలంలోని గొడిసెలపేట గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో సరస్వతి విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవ కార్యక్రమం శనివారం నిర్వహించారు ఈ సరస్వతి విగ్రహ దాత చింతకింది సంధ్య చింతకింది లావణ్య పోచయ్య (ఆర్ఎంపీ) భారాసా పార్టీ సీనియర్ నాయకులు అందజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం తో పాటు గ్రామ ఎస్ ఎం సి చైర్మన్ గంగదరీ శంకరయ్య,కో ఆప్షన్ సభ్యులు సామ ఎల్లారెడ్డి, భారాసా పార్టీ ఎండపెల్లి మండల బీసీ సెల్ కన్వీనర్ చింతలతిరుపతి,గొడిషెలపేట భారసా పార్టీ గ్రామ అధ్యక్షులు అరికిల్ల మహేందర్,భారాస పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు కందికట్ల రాజేశం, ఆడేపు శ్రీనివాస్ సర్పంచ్ మెతుకు స్వరూపస్వామి తదతరులుపాల్గొన్నారు.

## వరి పంట లో కాండం తొలుచు పురుగు నివారణ పై చర్యలు

**సూర్య- కోరుట్ల**



కోరుట్ల మండలం లోని మాదాపూర్ గ్రామం లోని వరి పొలాలను మండల వ్యవసాయ అధికారి నాగమణి శనివారం సందర్శించారు.వరి పంట లో కాండం తొలుచు పురుగు ఎక్కువగా ఆశిస్తుంది అని రైతులకు తెలిపారు, దీని నివారణకు 15 రోజుల లోపు అయితే 10 కేజీల కార్బోఫ్యూరాన్ గుళికలు ఏకరానికి, 20 రోజులు దాటిన పైరు లో పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటే కార్తప్ హైడ్రో క్లోరైడ్ 50 ఎస్పీ మందును 400 గ్రాములు ఏకారానికి వాడి అరికట్టవచ్చు నని వ్యవసాయ అధికా రి అన్నారు.పొలం సందర్శన లో వ్యవసాయ అధికారి తో పాటు ఉప సర్పంచ్ మల్లారెడ్డి, గంగాధర్ రైతులు పాల్గొన్నారు.

## ఈ నెల 22 న సెలవు ప్రకటించాలి

**- రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మి నారాయణ**

**సూర్య జగిత్యాల టౌన్**

అయోధ్య రామ మందిర నిర్మాణం సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థలకు సెలువు ప్రకటించాలని బి సి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసీపట్ల లక్ష్మీనారాయణ శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఉత్తరప్రదేశ్ లోని అయోధ్యలో రామాలయ ప్రారంభం రోజున సెలవు ప్రకటించాలన్నారు. బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి అలిశెట్టి ఈశ్వరయ్య, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బి.సి సంక్షేమ సంఘం జగిత్యాల నియోజకవర్గం అధ్యక్షులు తిరుపురం రాంచందర్, యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనుమల్ల సంజయ్ సామ్రాట్, బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు జాజాల రమేష్, బి.సి నాయకులు తిరుపురం శ్రవణ్ కుమార్, బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ గురుకుల జూనియర్ కళాశాలలో ప్రవేశాల కొరకు దరఖాస్తుల ఆహ్వానం..

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఫిబ్రవరి 6 లోపు మంథని మైనారిటీ గురుకుల జూనియర్ కళాశాలలో ఎంపీసీ, బైపిసి కోర్సులలో ప్రవేశాల కొరకు ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకోవాలని మంథని గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ అస్మా జబీన్ శనివారం తెలిపారు. మంథని మైనారిటీ గురుకుల బాలికల జూనియర్ కళాశాల ఇంటర్ మొదటి సంవత్సరములో ఎంపిసి, బైపిసి కోర్సులకు ధరఖాస్తు చేసుకోవచ్చని, ఎలాంటి ఫీజు లేకుండానే ఫిబ్రవరి 6 లోపు ఆన్ లైన్ లో www.tmreis.telangana.gov.in వెబ్ సైట్ ద్వారా ధరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకునే సమయంలో పాస్ పోర్ట్ సైజ్ ఫోటో , ఆధార్ కార్డ్, జనన ధృవీకరణ పత్రం లేదా స్టడీ సర్టిఫికేట్, కుటుంబ ఆదాయ సర్టిఫికేట్, కులం సర్టిఫికేట్ (అవసరమైనచో), సెల్ నంబరు నివాస ధృవీకరణ సర్టిఫికేట్ జత చేయాలని అన్నారు. మైనారిటీ గురుకుల కళాశాలలో ప్రవేశాలపై ఇతర వివరాలకు 8096286629, 9154365025 ఫోన్ నెంబర్ల నందు సంప్రదించాలని

## మృతుని కుటుంబానికి అండగా నిలిచిన ప్రభుత్వ విప్ ఆది

**- బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత**

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండల కేంద్రానికి చెందిన పీసరి భూమనందం గత నాలుగు నెలల క్రితం ఆనారోగ్యంతో మృతి చెందిగా మృతుని కుటుంబానికి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అండగా నిలిచారు. పేదరికంతో బాధపడుతున్నా పీసరి భూమనందం కూతురు వైష్ణవి డిగ్రీ ప్రైవేట్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతూ కాలేజి ఫీజ్ చెల్లించేందుకు ఇబ్బంది పడుతుండటంతో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కాలేజి ఫీజ్ నిమిత్తం 18వేల రూపాయలను పంపించగా శనివారం స్థానిక సర్పంచ్ తర్రె ప్రభలత- మనోహర్ నాయకులతో కలిసి బాధిత కుటుంబానికి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిసరి భూమానందం మృతి చెందిన తర్వాత అతని కుటుంబాన్ని ఆది శ్రీనివాస్ పరామర్శించిన సందర్భంలో వారి కుమార్తె వైష్ణవి చదువుకు అయ్యే ఖర్చును తానే భరిస్తానని మాట ఇచ్చారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం వైష్ణవి మొదటి సంవత్సర కాలేజ్ ఫీజును ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు నేడు వారి కుటుంబానికి అందించామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తర్రె మనోహర్, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, మాడిశెట్టి అభిలాష్, పిడుగు లచ్చిరెడ్డి, గుగ్గిల వెంకటేష్, ఇప్ప మహేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అత్యధిక రవాణా చేసిన సి.హెచ్.పి ఉద్యోగులను అభినందించిన జీ.ఎం

**సూర్య సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ లో ఒక రోజుకు సుమారు 26 వేల టన్నుల( సుమారు 13 రేకులు) బొగ్గు రవాణాను చేసే సి.హెచ్. పి శుక్రవారం 37058 టన్నుల బొగ్గు(18 రేకులను) ఎన్. టి .పి .సి . కి రవాణా చేసి రికార్డును సాధించింది. అదే విధంగా శుక్రవారం రోజున ఓసిపి -1 ఉపరితల గనిలో 10,500 టన్నుల బొగ్గు ఉత్పత్తికి గాను 15,716 బొగ్గు ఉత్పత్తిని సాధించినది. రవాణా లోనూ, ఉత్పత్తిలోనూ ఈ ఘనత సాధించినందుకు గాను ఆర్జీ-3 జీ.ఎం. నరేంద్ర సుధాకరరావు సంబంధిత అధికారులైనటువంటి ఏరియా ఇంజనీర్ పి. ఎలీషా, ప్రాజెక్ట్ అధికారి ఎన్. రాధాకృష్ణ, సిహెచ్ పి డీజీఎం కాశీ విశ్వేశ్వరరావు లతోపాటు సంబంధిత అధికారులకు, ఉద్యోగులకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ, ఇదే స్ఫూర్తితో మునుముందు కూడా అందరము కలసి కట్టుగా పనిచేసి,నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించుకోవాలని తెలియజేశారు.

## ఆర్థిక సహాయం అందజేత

**సూర్య మల్యాల**



మల్యాల మండల కేంద్రానికి చెందిన ముకుంద ఆనంద్ ప్రసాద్ చాలా కాలంగా అనారోగ్యంతో భాదపడు తున్నాడు. విషయం తెలుసు కున్న సామాజిక సేవకులు గుడేటి రవితేజ, సంతోష్ శనివారం ఆనంద్ ప్రసాద్ కు ఖర్చుల నిమిత్తం రూ.5 వేల తో పాటు 25 కిలోల బియ్యం అందజేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మంద నాంపెల్లి, దూడం మహేష్, వార్డ్ సభ్యులు శనిగారపు తిరుపతి, పులి సంకీర్త్, గుగ్గిళ్ల వెంకటేష్, శివ, దూడం శ్రీధర్, ముష్కం ఆనంద్ , తాటిపాముల చిరంజీవి, కుసుమ శంకర్, కొక్కుల విజయ్ మరియు తదితరులు పాల్గొన్నారు..

## మహిళ సాధికారతపై విద్యార్థులకు అవగాహన సదస్సు

**సూర్య కోనరావుపేట**



విద్యతోనే మహిళా సాధికారత సాధ్యమని మహిళాసాధికారత కో-ఆర్డినేటర్ రోజా అన్నారు.శనివారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థులకు భేటి బచావో, భేటి పడావో పథకం పై అవగాహన కల్పించారు. సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి మరియు బాలికల లైంగిక వేధింపు గురించి వాటిని ఎలా ఎదుర్కోవాలో అవగాహన కల్పించారు.మహిళలకు ఉన్న రక్షణ చట్టాలను గురించి కార్యక్రమంలో వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత సంస్థ సభ్యులు దేవిక, అంజలి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సాగర్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి మైనింగ్ కాన్ఫరెన్స్ బ్రోచర్ ను విడుదల చేసిన సింగరేణి డైరెక్టర్

**సూర్య సెంటినరీ కాలనీ**



మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల మైనింగ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 19,20 తేదీలలో జరిగే మైనింగ్ సైన్సెస్ 2 వ జాతీయ స్థాయి కాన్ఫరెన్స్ బ్రోచర్ ను సింగరేణి సంస్థ డైరెక్టర్ (పీపీ) కే.వెంకటేశ్వర్ రెడ్డి ఆవిష్కరించారు. రీసెంట్ ట్రెండ్స్ ఇన్ మైనింగ్ అండ్ మినరల్ ఇండస్ట్రీస్ ఫర్ సస్టైనబుల్ డెవలప్మెంట్ అనే అంశంపై ఇట్టి కాన్ఫరెన్స్ జరుగుతుంది. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్ రెడ్డి, ఆర్జీ -3, అర్జీ -2 జీ.ఏం లు నరేంద్ర సుధాకరరావు, ఎల్.వి సూర్యనారాయణ లు, మైనింగ్ విభాగాధిపతి మూర్తి, ఈఈఈ హెడ్ దుర్గా రావు, ఆఫీసు సూపరిండేంట్ రవికుమార్, స్టూడెంట్ కో-ఆర్డినేటర్స్ ఎన్.హరి, ఎం. అనూష తదితరులు పాల్గొన్నారు.

## దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

**సూర్య బోయినపల్లి**

శనివారం మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ కట్ట గోవర్ధన్ గౌడ్ నీ పరామర్శించారు. దాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కట్ట గోవర్ధన్ గౌడ్ పై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన దుండగునీ నీ వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య, వైస్ ఎంపీపీ కొనుకటి నాగయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ లెంకలా సత్యనారాయణ రెడ్డి, మణువాడ ఎంపీటీసీ గీత మల్లారెడ్డి, ఉప సర్పంచ్ ,మండల కోఆప్షన్ అజ్జు, బి ఆర్ ఎస్ నాయకులు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, గుంటి శంకర్, సంబ లక్ష్మిరాజం, బీమానాతుని రమేష్, కన్నం సాగర్, అమ్మిగల్ల బాబు, మంద వెంకటేష్ తదితరులు ఉన్నారు.

# సింగరేణి సంస్థ లో నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలి

**- డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్) జి. వెంకటేశ్వర రెడ్డి**

**సూర్య సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ లో నిర్దేశించిన బొగ్గు, ఓ.బి (మట్టి వెలికితీత) లక్ష్యాలను భద్రతతో సాధించుకోవాలని డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ (ప్రాజెక్ట్) జి. వెంకటేశ్వర రెడ్డి అన్నారు. శనివారము ఆయన రామగుండం-3 ఏరియాలోని ఓ.సి.పి-1, ఓ.సి.పి-2 ఉపరితల గనులను సందర్శించి నడుస్తున్న పనులను పరిశీలించారు.డైరెక్టర్ జి. వెంకటేశ్వర రెడ్డి కి ఆర్జీ-3 జీ.ఎం నరేంద్ర సుధాకరరావు ఏరియాలో ఉత్పత్తి లక్ష్యాలను సాధించుట కొరకు తీసుకుంటున్న చర్యలను, చేపడుతున్న ప్రణాళికల గురించి వివరించారు. డైరెక్టర్ మాట్లాడుతూ నిర్దేశించినటువంటి బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అలాగే మట్టి వెలికితీత(ఓ.బి) ఎప్పటికప్పుడు తొలగిస్తూ ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించుకోవాలని, అందుకు కావలసిన ప్రణాళికలను రూపొందించుకోవాలని, తగిన చర్యలను చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రాజెక్ట్ అధికారులు నలజాల రాధాకృష్ణ, కూర్మ రాజేందర్, ప్రాజెక్ట్ ఇంజనీర్లు ఆర్. శ్రీనివాస్, ఎం. నాగరాజు, మేనేజర్లు ఉదయ్ హరిజన్, కె.వి. రామారావు లతోపాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.